అమ్మకము
15"×11" సైజుగల స్టీల్ 12 న్ను కార్డులు 18 న్ను గల పిన్నరు ప్రెస్సులు. హోమ్‌ట్రెడిల్/పవర్‌ట్రెడిల్ పంపులో సహా మావద్ద తయారై రెడిగాయున్నవి.
3" బండపు టేబిల్ సెల్లర్సు. చెరుకు గానుగులు పసుపుదాట్నములు. పప్పు రాట్నములు. తయారై రెడిగాయున్నవి.
నేషనల్ యింజనీరింగు వర్క్‌సు. చాదే అప్పారావు. కాకినాడ.

ఆంధ్రపత్రిక.

మమ్మత్ యేజన్సీస్
8, రంగూన్‌స్ట్రీట్, జి. టి. మద్రాసు.
బంగారుపేపరు, సైదాపేటపు రిబ్బనులు. యిన్‌స్ట్రుమెంట్ బాక్సులు, బెంట్లిప్పులు. మేరా హెచెనవు, లివర్‌ప్రెస్సు. మెటల్ టేబులు. మెటల్-కిచెబోర్డులు: సెంట్రల్‌ప్రెస్ నోటుబుక్కులు, స్కూలుపరు నోటుబుక్కులు కవర్లు. పాండిచేరి శిరాబు మొదలైనవి స్టాకులోనుంచి వెంటనే దొరకును.

The Andhra Patrika, Madras. | Regd. No: 1118. | Vol 32. | WEDNESDAY. | 15th August, 1945. | No. 115. | వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

ద్వితీయ ప్రపంచ సంగ్రామ సమాప్తి

"స్వాతంత్ర్య వీరులను కాంగ్రెస్ విస్మరింపదు"

ఆచార్య కృపాలనీ గంభీరప్రకటన

"నిర్లక్ష్యముగా రాజప్రతినిధి సిమ్లా సభను సమావేశపరచెను"

బొంబాయి, ఆగస్టు 13: ప్రపంచములో యిప్పుడు జీవించుచున్న అభివృద్ధికాము లందరికంటె మహాత్ముడు గొప్ప వాడు. నిజమైన అభివృద్ధి కోరు మానవులందరు మహాత్ముని సిద్ధాంతములను అనుసరింప వలసియున్నది' అని ప్రోగ్రెసివ్ గ్రూప్ సభలో ఉపన్యసించుచు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆచార్య జె. బి. కృపాలనీగారు ప్రకటించిరి.

1942 సం॥ ఆగస్టు నుండి భారత రాజకీయ పరిస్థితులను సింహావలోకనము గావించుచు ఆచార్య డిట్లు చెప్పెను: భారత స్వాతంత్ర్యోద్యమము నైతిక బలముపై ఆధారపడి యున్నది. ఈ కారణముచేత కాంగ్రెసు భారత స్వాతంత్ర్యోద్యమము చెప్పుడు ప్రారంభించినను అది బలవత్తరమైన దనుచుండెను. పోయినసారి ప్రారంభమైన ఉద్యమము కాంగ్రెసుచే ప్రారంభింపబడక పోయినను అది నిజమైన ప్రజోద్యమముగా వుండెను. ఆ సమయమున ప్రజల స్వాతంత్ర్య కాంక్ష అప్రయత్నముగా జాతీయతట అదియేనెల్లడి యయ్యెను. సంశయగ్రస్తులగు వారు ఏమైనను సరే రాజీచేసి కొనగోరు వారు మన స్వీయజనముపై విశ్వాసములేని వారుగా నున్నారు. ఇట్టి వారు తమకంటె యెదుట జరుగుచున్న వ్యవహారములను మరచుచు భారత దేశమునకు స్వాతంత్ర్యము చేకూరునని విపరీతమగు ఆశపెట్టుకొని యున్నారు.

సిమ్లా సభ

లక్ష్యమేమియులేకుండ రాజప్రతినిధి సిమ్లాసభ సమావేశ పరిచెను. జేనబడైన జిన్నాగారి కోర్కెను రాజప్రతినిధి ఒక వంక నిరాకరించి మరియొక వంక సభ భగ్న మగుటవల్ల పైబడ్డ నిందను తనపైత్తిమీదవేసికొనుట దుర్గ్రాహ్యముగా నున్నది. వేవెల్ ప్రభువు బ్రిటిష్ ప్రభుత్వమువారి నిజమైన ప్రతినిధిగా వ్యవహరించెనని నా భావము. ఉదారంగా ప్రవర్తించి, బ్రిటిషుప్రభుత్వమును భారతజాతీయవాదుల తీవ్ర విమర్శనల నుండి ఆయన రక్షింపగోరెను. తాత్కాలిక సమయములోగాని, మరెప్పుడుగాని ముస్లిమ్‌లీగువారు కేంద్ర ప్రభుత్వము సంగీకరింపరు' అని జిన్నాగారు బొంబాయి సభలో చెప్పియుండిరి. సిమ్లా సభలో జిన్నాగారవలంబించిన వైఖరికి యిది విరుద్ధముగానున్నది. తాత్కాలిక సమయమునకు తాత్కాలిక కేంద్ర ప్రభుత్వ మేర్పరుచుట దుర్యోధ్యేయమని జిన్నాకు తెలిసియుండెనుగదా! ఐన ఆతడు సిమ్లా సభలో యెందుకు పాల్గొనెను?

వీరులను కాంగ్రెసు విస్మరింపదు

తమ దేశమునకు ఘనత చేకూర్చుటకు ప్రాణము - లర్పించిన మహేంద్రచౌదరి వంటి వీరులను కాంగ్రెసు యెన్నడు విస్మరింపదు. వారు దేశభక్తులు. వారిని ఉరితీసినందువల్ల మనము ఘోషాపేళధరితులను కాగూడదు. మనదేశ స్వాతంత్ర్యమునకై వారు ధైర్యసాహసములతో చేసిన త్యాగమును మనము జ్ఞాపకముంచుకొని మన పోరాటము సమాప్తమగువరకు పోరాడవలెను. (అ. ప్రె.)

మిత్రరాజ్యాల షరతులను జపాన్ అంగీకరించింది

త్వరలో చక్రవర్తిప్రకటన

న్యూయార్కు, ఆగస్టు 14: అమెరికా ద్వారా మిత్రరాజ్యాలు పంపిన సంధి షరతులకు జపాను ఒప్పుకున్నదని జపాన్‌వార్తాసంస్థ ప్రకటించింది. అమెరికా యుద్ధప్రచార కార్యాలయం ఈ విషయాన్ని తెలియజేస్తున్నది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం నేటితో సమాప్తమైంది. 1939 సెప్టెంబరు 1-వ తేదీన పోలండుపై నాజీ జర్మనీ దండయాత్రతో యూరప్‌ఖండ యుద్ధంగా ప్రారంభమై, 1941, డిసెంబరు 7-వ తేదీన ప్రపంచ సంగ్రామంగా మారి పోయింది. దూరప్రాచ్యంలో బ్రిటన్, అమెరికాలపై జపాను యుద్ధం ప్రకటించింది 1941 డిసెంబరు 7-వ తేదీనే.

ఈ ప్రపంచ సంగ్రామం 5 సంవత్సరాల 11 నెలలు జరిగింది. యూరప్‌ఖండ యుద్ధం 6 సంవత్సరాల 8 నెలలపాటు, దూరప్రాచ్యయుద్ధం దాదాపు మూడుసంవత్సరాల 8 నెలల్లపాటు జరిగింది.

నేటితో యుద్ధరాంధ సమాప్తి పొందింది; ఇక లోకశాంతి పర్వం ప్రారంభం కావలసి వున్నది.

త్వరలో జపాన్ చక్రవర్తి ప్రకటన?

లండన్, ఆగస్టు 14: జపాన్‌వార్తా సంస్థ ప్రకటన ఇలా తెలియజేస్తున్నది. "పాట్స్‌డాం ప్రకటనకు అంగీకరిస్తు జపాన్ చక్రవర్తి త్వరలో ఒక సందేశం పంపబోతున్నట్లు తెలుస్తున్నది."

మిత్రరాజ్య సంధిషరతులకు జపాను ఒప్పుకున్నదని వచ్చినవార్త అమెరికా యుద్ధప్రచారశాఖ వెలువరించిన అన్వయం మాత్రమేగాక, పాట్స్‌డాం ప్రకటనకు జపాన్ అంగీకరించినదనే అధికారపూర్వక వార్త మాకు అధికారపూర్వకంగా అమెరికాకు రాలేదు. ప్రెసిడెంట్ ట్రూమన్ సాక్షాత్తు పలహారాలు బ్రిటిష్‌హౌసుకు వచ్చాడు. మిగతా ఉద్యోగులుకూడా త్వరలో రాబోతున్నారు.

మిత్రరాజ్య షరతులు

లండన్, ఆగస్టు 14: మిత్రరాజ్యాలు జపానుకు ఈ క్రింది షరతులను ప్రతిపాదించినవి.

(1) మిత్రరాజ్య సర్వసేనాని అధికారానికి లోబడి, జపాను చక్రవర్తి, ప్రభుత్వం ప్రవర్తించాలి.

(మిత్రరాజ్య సర్వసేనానిగా జనరల్ మెక్ ఆర్థర్ నియమింపబడినట్లు వార్త ఇదివరకు వచ్చింది).

(2) మిత్రరాజ్యాలలోని జపాన్‌సేనలకు లొంగుబాటు ఉత్తర్వును చక్రవర్తి జారీచేయాలి.

(3) యుద్ధనౌకలు, నిర్బంధంలో వున్న పౌరులను జపాను ప్రభుత్వం తక్షణమే సురక్షితస్థానాలకు మార్చాలి.

(4) పర్యవసానంగా తమకు ఏలిన్నమైన ప్రభుత్వం వుండవలసిందీ జపాన ప్రజలే నిర్ణయించుకోనచ్చు.

(5) కొంతకాలంపాటు మిత్రసేనలు జపానులో ఫండ్ దానికి జపానువారు బస్తుకోవాలి.

ఇట్లన్నందు ద్వారా జపాను ప్రభుత్వానికి మిత్రరాజ్యాలు పై షరతులు పంపినవి.

పాట్స్‌డాం షరతులు

పాట్స్‌డాంసమావేశంలో ప్రెసిడెంటు ట్రూమన్, చర్చిల్, చాంగ్‌కైషేక్ గారలు ఈ షరతులు ప్రతిపాదించారు. (1) నాల్గు ప్రధానద్వీపాలపై మాత్రమే జపాన్ చక్రవర్తి అధికారం నిర్వహించాలి! మిత్రరాజ్యఅనుమతిని అనుసరించి చక్రవర్తి కొత్త ప్రాంతాలపై అధికారం స్వీకరించవచ్చు. (2)నూతన్న వ్యవస్థ ఏర్పడే వరకూ మిత్రసేనలుజపానులో కొన్నిస్థానాలను ఆక్రమించవచ్చు. (3)జపాను సేనలను నిరాయుధులుగా చేయాలి. (4) జపాన్ యుద్ధపరిశ్రమలను ధ్వంసం చేయడమవుతుంది. యుద్ధనష్ట పరిహారాలను వస్తురూపంలో వసూలు చేయడమవుతుంది.

సాయంత్రం 6-30 కు ముఖ్య వర్తమానం

జపానీస్ ఏజన్సీ రిపోర్టు

న్యూయార్కు, ఆగస్టు 14: భారత కాలమానం ప్రకారం ఈ సాయంత్రం 6 30 కు "ముఖ్య విషయ మొకటి" చెప్పవలసియుండని ఇక్కడ వినిపించిన జపానీస్ న్యూస్ ఏజన్సీ రిపోర్టును బట్టి తెలుస్తున్నది. ఆక్రమిత ఏషియా ప్రాంతాలకు ఈ ప్రసారాలు జపాన్ భాషలో చేశారు. మొదట్లో ఇంగ్లీషులో చేసిన ప్రకటన ఇంకా జపానీస్ భాషలో ప్రసారం కాలేదు.

మలయా, ఈస్ట్ ఇండీసుల లోని జపాన్ సేనలు

ప్రత్యేక లొంగుబాటు ఉత్తర్వు

లండన్, ఆగస్టు 14: మలయా, ఈస్ట్ ఇండీసులలో వున్న జపాన్ సేనలకు ప్రత్యేక లొంగుబాటు ఉత్తర్వును లేవక్క నీచేసుంచనే సేప్పవచ్చు. రంగూను యాన్న "రేడియో మెయిల్" పత్రిక విలేకరి కారిస్ బెంగాలో అన్నయ సమాచార కార్యాలయంవారు చెప్పినారు

అన్ని పార్టీల యెడల కాంగ్రెస్ సుహృద్భావం

అజద్-వేవెల్ లేఖలు వెల్లడి చేయుము

కాంగ్రెస్ మహాసభాధ్యక్షుని ప్రకటన

గుల్బర్గా, ఆగస్టు 13: కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు మౌలానా అజదుగారు అసోసియేటెడ్ ప్రెస్‌వారితో ముచ్చటించుచు సిమ్లా సభ సందర్భమున తనకును వేవెల్ ప్రభువుకును మధ్య నడిచిన లేఖలు యెప్పుడు ప్రచురింపబడినను, అవి అన్ని పక్షముల యెడల కాంగ్రెసువారి సుహృద్భావమును అందరి సహకారమును గైకొనుకృతనిశ్చయమును వెల్లడించునని చెప్పిరి.

వారి ప్రకటనలో ఈక్రింది విశేషములుకలవు. "సిమ్లా సభాధ్యక్షులు సలాహా వేజలుకును, నాకును మధ్య నడిచిన లేఖల విషయమై యిటీవల మహమ్మదాలీ జిన్నాగారు కొక పత్రికా ప్రకటన గావించిరి. నేను అధ్యక్షుని నిర్ణయమును ఊహించి, సాంఘ్య నడిచిన లేఖలను ప్రచురింపవలెనని ఆ ప్రకటనలో వారు కోరిరి. ఈ లేఖల ప్రచురణకు, అనుమతింప కలసినదని నేను సభాధ్యక్షుని కోరితినని నేరుగా చెప్పనవసరములేదు. కాని అధ్యక్షుని నిర్ణయమును నేను అంగీకరింపకుండుట ప్రజా వ్యవహార నిర్వాహణమునకు యెంతమాత్రము అనుసరణముగా నుండదు. ఐనప్పటికి, సిమ్లా సభా సందర్భమున నాకును వేవెలు ప్రభువుకును మధ్య నడిచిన లేఖలు ఎప్పుడు ప్రచురింపబడినను, అన్ని పక్షముల యెడల కాంగ్రెసుకు సుహృద్భావము కలదని ప్రతివానికి సంతృప్తి కల్పనీ దేదియు వానివల్ల నెల్లడి కాదని నిశ్చయముగా చెప్పగలను. ఉపయుక్తముగా పరిణమించు సహకారమునకై అన్ని పక్షములవారిని కలియదీసికొని వచ్చుటకు కాంగ్రెసువారు కృతనిశ్చయులై యున్నారని ప్రతివానిని సంతృప్తి పలుపనిదేదియు వానివల్ల వెల్లడి కాదనిగూడ నిశ్చయంగా చెప్పగలను.

ఈ ఉత్తర ప్రత్యుత్తరముల విషయమై అనేక అనుమానములను వెల్లడించుచున్నారు. కాని యిట్టి అనుమానములకు ఆధారభూతమగు నదేమియు ఆ లేఖలలో లేదని జిన్నాగారికిని దేశమునందలి తక్కినవారికిని నేను నిశ్చయముగా చెప్పగలను. జిన్నాగారు వాంఛించునెడల ప్రజావ్యవహార నిర్వహణము లో అవలంబింపవలసి మర్యాదకు అనుగుణముగా నేను ఈ ఉత్తర ప్రత్యుత్తరములను జిన్నాగారికి రహస్యముగా చూప సంసిద్ధుడనై యుండుదును. ఈ విధముగా చేయుటవల్ల నేను సభాధ్యక్షునినిర్ణయమును గౌరవించినవాడనగుదును. ఇంతియగాదు, ఈ లేఖలను ప్రచురింపవలెనని జిన్నాగారు యే ఉద్దేశముతో కోరుచున్నారో ఆ ఉద్దేశ్యమునకును ప్రస్తుత సమస్యకును సంబంధ మేమియులేదని నేను స్వయముగా ముస్లిమ్‌లీగు అధ్యక్షుని సంతృప్తిపరుపగలనుదును. ఈ లేఖల యందలి విషయమును ఊహించికొన్ని యితర సమస్యలను లేవదీయుచున్నారు. ఊహపై ఆధారపడు ఈ యితర ప్రశ్నలు ఉత్పన్నముకావు. అ. ప్రె.

విజయోత్సవాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 14: జపాను కరణాగతినిగూర్చి పైప్రాయి బ్రాడ్‌కాస్టు వచ్చిన మరు రెండురోజులు విజయోత్సవాలకుగాను ఇండియాలో అధికారులు సెలవు ప్రకటించనున్నారని రూఢిగా తెలుస్తోంది.

మార్కెటు ధరలు

మద్రాసు, ఆగస్టు 14:

బొంబాయిమార్కెటు 2½ గంటలకు	
బంగారం 1 తులం 1 కి	రు. 69-10-0
వెండి 100 తులాలు	రు. 129-8-0
మద్రాసు మార్కెటు	
బంగారం 1 తులం 1 కి	రు. 71-0-0
వెండి 100 తులాలు	రు. 130-0 0
సవరన్ 1 కి	49-8-0

హిందూ మహాసభలో ముస్లింలకు స్థానం

డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీగారి ప్రకటన

లక్నో, ఆగస్టు 13: నేట ప్రారంభమైన జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో అఖిలభారత హిందూ మహాసభ అధ్యక్షులైన డా॥ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీగారిలా చెప్పారు: "పాకిస్థాన్ రూపకంగానైనా లేక ఏ ఇతర రూపకంగా అయినప్పటికి భారతదేశ విభజన హిందువులకు పూర్తిగా అసమ్మతము; ఇట్టి విభజన భారతదేశ సమస్యలను పరిష్కరించజాలదు. దేశాన్నెదుర్కొంటూన్న రాజరాజకీయ సమస్యల విషయమై మహాసభ అవలంబించ దలచిన విధానమును తెలియ బరుచుచువారు ఒక నివేదిక తయారు చేసియున్నారు; ఈ నివేదికను యొక్క ప్రతులను పత్రికా ప్రతినిధులకు సమావేశంలో ముఖర్జీగారు పంచిపెట్టారు.

మహాసభ బలీయమైన సంస్థ కావటం చేత పైతరగతి భాగతీయులలోనే కాక జనసామాన్యంతో కూడా గాఢ సంపర్కమేర్పరుచుకోవలసిన వారన్నారు. ప్రస్తుతం మహాసభ ముస్లింలను చేర్చుకోవడం లేదన్నమాట నిజమే; కాని సంయుక్త భారతదేశానికి, స్వాతంత్ర్యానికి పోరాడే ముస్లింవర్గ మేదన్నా ఉంటే మేము వారిని మహాసభలోకి సంతోషపూర్వకముగా చేర్చుకుంటాము. హిందువులయొక్క రాజకీయ హక్కులను నరికివేయడానికై బ్రిటిష్ ప్రభుత్వము నానా పన్నాగాలు పన్నుతోందనడంలో సందేహం లేదు. దీనివల్ల హిందువులకే కాక భారత జాతీయతకే వినాశము వాటిల్లనున్నది.

పాకిస్థాన్ విషయమై మాట్లాడుచూ ముఖర్జీగారిలా అన్నారు: భారతదేశాన్ని హిందూస్థాన్ పాకిస్థాన్‌లలోకి విభజించినట్లయితే పాకిస్థాన్‌లో కోట్ల కొలది హిందువులు, హిందుస్థాన్‌లో కోట్ల కొలది, ముస్లింలు మిగులుతారు. ఈవిధంగా ఏర్పడిన హిందూ ముస్లిం సైన్యాలపట్ల హక్కులను పాకిస్థాన్ హిందూస్థాన్‌లు శ్రద్ధతో రక్షించవలసి ఉంటుంది, అని జిన్నాగారు కూడా ఒప్పుకుంటాడు. ఇట్టి పరస్పర సహకారాని కంగీకరించినచో దేశాన్ని ప్రత్యేక మండలాలలోకి విభజించవలసిన అవసరమేమున్నది?

బెంగాలులో ముస్లింలు నూటికి 54 రున్నారు. కాబట్టి మిగిలిన 46 అల్పసంఖ్యాకులైనారు. బెంగాల్ పాకిస్థాన్‌లో చెరవలసిన దీ లేనిదీ ఈ 54 గురు ముస్లింలే నిర్ణయించాలి అని జిన్నాగారనుకున్నాడు. ఇది సమంజసమేయిదే భారతదేశం మొత్తంమీద సుమారుగా 75 పాతికన్న హిందూవర్గం మాత్రమే ముస్లిం ప్రభుత్వాలేకుండా జీవించి జన విషయమై ఎందుకు నిర్ణయించకూడదు?

భారతదేశంలోని సర్వజాతీయ వర్గాలు

(2 వ పేజీ చూడుడు)

అశోకా అమ్లా హేరాయిలు - అశోకా అమ్లా పొమేడ్.
తీపి గుణాలవల్లను, వాసనవల్లను తయారైనవి.
నూపరిసుశీతులయందు పాటిలేనివి. సర్వజనులను
పెంచి పుష్టుల పరచును.

పెద్దబుడ్డి రు 1—12—0, చిన్నబుడ్డి రు 1—5—0.
విజయా కెమికల్సు — తిరుపన్నామలై.

స్త్రీల ఋతుదోష నివారణకు
ఆరోగ్యరక్షణకు. సంతాన సఫలతకు
లోధ్ర
కెసరికుటీరం లిమిటెడ్, మద్రాసు.

అమ్మకము

ఆయిల్ యెక్సుపెల్లర్సు "క్రవ్"

ప్లాండర్డు టైప్ వంటి పనితనము గలవి తగ్గింపుధరలతో అమ్మబడును. ఎం.ఎ.ఎస్. అండ్ కంపెనీవారిచే తయారుచేయబడినది.

సోల్ ఏజంట్లు:

M/s. Bhagwandas Rajkumar & Co.,
Lakshmi Nivas, Ramgali No. 4,
Brandreth Road, Lahore.

ELECTIONS

ఆంధ్రవిశ్వకళాపరిషత్తు సెనేటు ఎన్నిక

రిజిష్టర్డు పట్టభద్రుల స్థానములలో ప్రస్తుతము ఎన్నిక జరుగు స్థానమునకు నేను అభ్యర్థిగా నిలచుచున్నాను. సోదర రిజిష్టర్డు పట్టభద్రు లందరును ఈయెన్నికలో నాకు తమ ఓట్లనిచ్చి నా అభ్యర్థిత్వమును బలపటుపప్రార్థన.

ఎన్నోజు మానవాచార్యులు, ఎం.ఏ;
నూజివీడు, 4-8-45.

బహుమతి రు. 1,000

నిలిచిన ఋతుస్రావము

"మెన్సో లైన్ పిల్సు" అనేకరోజులుగా నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకేదినములో రక్కసపరచును. వెల రు 5/8
"మెన్సో లైన్ స్పెషల్" ఋతుస్రావమును వెంటనే తేబోర్సు శక్తిగలది. వెల రు. 12/4/- గ్యారంటీ.
"గర్భనిరోధమునకు సంపా" 5 సం॥ రాల్కాలిక గర్భనిరోధమునకు గ్యారంటీ. వెల రు 5/4 నిరంతర గర్భనిరోధమునకు రు 10/4/- పిటిలవల సుగుణములేదని నిరూపించు వారికి కూ. 1,000 బహుమతి. 3 (2-30)

KAVIRAJ L. SIGHA (A. P. M.)
GAWALMANDI, LAHORE.

నరములకు ; మెదడుకు

అశ్వగంధారిలేహ్యం

బంగారము : కస్తూరి గలది

సేహము, నిస్సత్తువ, శుక్రనష్టము, నిద్రమము బలుబలపుట, నరములబలహీనత, మధ్య వయస్కత్వము, మొదలగునవి మాయమై పుష్టి రేజను, కలుగును, సంభోగశక్తి అతిశయించును. అత్యంత వీర్యవృద్ధికరము. బుద్ధితో పనిచేయువారికి అమృతము. అత్యద్భుతబలవర్ధక రసాయనం. (20 రోజులకు) 20. ఈ జర్నీ కూ. 3/4 : పోస్టు ఖర్చువేరు.

చరకాశ్రమము

92, సట్నంబజారు : : గుంటూరు.

బ్రాంచీలు :- (1) ఇన్సెస్పేట. రాజమండ్రి. (2) నరసాపురం. (3) వరంగల్. (4) ఒంగోలు.

ఉచితము

మీ విరామకాలంలో పెట్టుబడి యేమీ లేకుండా నెలకు రు. 300/- మొదలు రు. 600 వరకు సంపాదించుకోవచ్చును. కష్టంలేదు, రహస్యం లేదు. వేనకు వేలమంది లాభపొందినారు. న్యూగోల్డు 4 జతల ఫ్యాన్సీ గాజులు, బొంబాయి ఫ్యాషన్ ఒక ఉంగరం, బాకెటుతో ఒకగొలుసు, ఒకజత కెవిపోసులు పౌంపెల్సు కలిగిన ఒకపెట్టెకు వ్రాయండి. పవిత్రమైన క్యాటలాగు, పూర్తివివరాలు పుచితం. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

A. N. G. COMPANY.
P. B. 61 (A.P.M.) Lahore 2(2-150)

విరేచన బద్ధకం

ఉపేక్షచేయవద్దు

అట్లా చేస్తే

1. అలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద మురతలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్ము
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమౌనుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆధారపడవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అని తీపిగానుండు చాకోలేట్ విరేచనకారి బిళ్లలు

CASTOPHENE

C. 3

సమాసంజీవి

చురుకు, కొరుకు, బట్టింటు, మూత్రం కంటె రక్తముపడుట, తేలుపు, యెరుపు దద్దుర్లు శరీరగోగులు హరించును.

20 మాత్రలు వీసా 1-కి రు 2-0-0.

యస్. వి. శాస్త్రి అండ్ కో,
ముత్యాలపాలెం, పెరిదేవిపోస్టు (మదరాసు) ఒంగోలు.

ఆయిల్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కలపరక్షకు రాయి

సెంచురీ వుడ్ ఇండస్ట్రీస్ కంపెనీ,
బెంగుళూరు సిటీ.

సోల్ ఏజంట్లు:
మెస్సర్స్ శ్రీనివాస్ జనరల్ స్టోర్స్ కో.,
153, బ్రాడ్వే, మద్రాస్.

గంటల పంచాంగం

పార్థివ సం॥ శ్రావణ శు॥ సప్తమి
1945 సం॥ ఆగస్టు 15 బుధవారం

బుధ॥ ప 2-36 స్వా ప 9-48 వర్జ్యం ప 8-27 మొ 5-13 కు.

శు॥ అష్టమి ఆగస్టు 16 గురువారం

గు॥ అష్ట॥ సా 4-19 విశా ప 11-38 వర్జ్యం సా 4-0 మొ 5-45 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ శ్రావణ శు॥ సప్తమి బుధవారము

విజయవార్త

సురొక్కమారు మిత్రమండలి విజయశంఖారావము లోకమంతటను మారుమోగుచున్నది. జర్మనీ బేషరతుగా మిత్రసేనలకు లొంగిపోయి మూడు మాసములైనదో, లేదో జపాను శరణువేడుచు మిత్రమండలి విధించిన షరతులను అంగీకరించినదని నేడు టోకియో నగరమునుండి జపాను వార్తా సంఘము ప్రకటించినదనే సందేశము వచ్చినది. రమారమి ఆరు సంవత్సరములు సాగిన యీ రెండవప్రపంచసంగ్రామము ఇంతటితో సర్వసమాప్తమైనది. మిత్రమండలికి అఖండ విజయము లభించినది. రక్తస్రవాహములలో మునిగితేలిన మానవకోటికి కొంత మనశ్శాంతి లభించినది.

ఇకముందు తిరిగి ప్రపంచసంగ్రామమునుతలయెత్తకుండుటకై మహోత్కృష్ట ధర్మసూత్రముం శిరసావహించి త్రికరణశుద్ధిగా లోకశాంతిరక్షణకై దీక్షవహించి కొత్తజనము, కొత్తఉపాసన, కొత్తి అనుష్ఠానము ఆరంభించవలసి యున్నది.

ఈమహాసంగ్రామమును ప్రజాస్వాతంత్ర్య రక్షణార్థము చేయుచున్నామని మిత్రమండలి స్వీయ సంకల్ప నిర్వచనము చేసినది. అట్లాంటిక్కు ప్రణాళికను ప్రకటించినది. అట్టి ధర్మసంస్థాపన జరుగుటయే మిత్రమండలియొక్క ధర్మవిజయము. అట్టి సుస్థిరవిజయమున కీశత్రుశరణాగతి ముఖ్యసాధనము.

భారతవీరులు వేలకొలదిగా లయలకొలదిగ మిత్రమండలి విజయమునకై సమరరంగములలో తమరక్తమును ధారవోసిరి. భారతభూమి కోరిన ధనమిచ్చి, సకల వస్తుసంపదల సమర్పించి, మిత్రమండలికి కావుచేసువువలె తోడ్పడినది. భారతీయుల సేవాసహాయములకు ప్రతిఫలము ప్రజాస్వాతంత్ర్యమే. జపానుతోయుద్ధము ముగిసిన వెంటనే భారతదేశ స్వపరిపాలనాధికార విధాన నిర్ణయము చేయబడునని జేజెలు ప్రభువు ఇటీవల సిమ్లాసభలో వెల్లడించియుండెను. తథాస్తు! వారిసంకల్ప సిద్ధికి తరుణ మాసన్నమైనది. స్వతంత్ర భారతదేశము అఖిల ప్రపంచమునకు మంగళప్రదము.

చేనేత పరిశ్రమ

నాగపూర్ లో గత శుక్రవారము అఖిలభారత చేనేత పారిశ్రామిక మహాసభను ప్రారంభించిన గాంధేయవాదక రచయిత ఆచార్య అగర్వాలాగారు భారతదేశ నాగరికత మరుగుచ్చస్థితిలో ఉండుటకు చేనేత పారిశ్రామికులు ఎంతగానో తోడ్పడినారని, భారతదేశ పునర్నిర్మాణానికి ఈసంఘము బలయుతము కావలసి ఉన్నదని ప్రకటించినారు. అదేరోజున అఖిలభారత చేనేతబోర్డు ప్రథమ సమావేశమును ప్రారంభించిన రాజప్రతినిధి కార్యనిర్వహణసభ్యులునర్ అజీజుల్ హక్ గారున్నూ ఇదే అభిప్రాయమును వెల్లడించినారు. "ఎంత పనివారు అయినప్పటికినీ, నేతవాండ్లు ఈ దేశములో చాలా దీనావస్థలో ఉన్నారు. వారిని అందరూ దోచివేస్తున్నారు. రోజుకు ఎనిమిది, పదిగంటలు కష్టపడి పనిచేసేవారు కూలిగిట్టక పస్తు పడుకోవడము చాలా అన్యాయము" అని ఉద్ఘోషించుచూ "ఈ విధముగా ఇకముందు సాగనీయకుండా చేయుటకు ఏదోచేయవలసి ఉంటుంది." అని అజీజుల్ హక్ గారు శ్లాఘనీయమైన భావములను ప్రకటించినారు. కేంద్రప్రభుత్వము ఈ నాటివైనన్నూ నిజపరిస్థితిని గుర్తించి అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకతను గ్రహించినందుకు సంతసింపవచ్చును. కాని తమ ఆశయముల సాధించుటకు చేయదలచిన పనులెవ్వియో సవివరముగ తెలిపియుండలేదు.

కేంద్ర ప్రభుత్వము వారు ఏర్పాటుచేసిన అఖిలభారత చేనేత పారిశ్రామికబోర్డు పరిశ్రమ పునర్నిర్మాణమునకూ, పారిశ్రామికుల జీవితప్రమాణాభివృద్ధికీ ఎంతవరకు తోడ్పడగలదు అన్నది సందేహాస్పద విషయము. చేనేత పారిశ్రామికుల కందు సరియైన ప్రాతినిధ్యములేదు. కనుకనే అగర్వాలాగారు "ఈ చేనేత పరిశ్రమ బోర్డు పారిశ్రామికులకు అపకారమే చేస్తుంది గాని ఉపకారము చేయదు." అని హెచ్చరించినారు. వ్యవసాయం విషయములో వలెనే ఈ పరిశ్రమ విషయములో నూ ప్రభుత్వమునకు సమగ్రమైన పునర్నిర్మాణ పథకం అంటూ ఏమీ లేదు.

దొంగలు పడిన ఆరుమాసములకు కుక్కలు మొరిగినవన్నట్లు ఆరు సంవత్సరముల యుద్ధతాకిడితో చేనేత పారిశ్రామికులు పూర్తిగ చితికి, "ఆర్థికముగ దరిద్రులై పోయిన" తరువాత ప్రభుత్వము వారు ఇప్పుడు కన్నీళ్లు తెరచినారు. కనిష్ఠ వేతన ప్రమాణము నిర్ణయించవలెనని ఈనాడు హక్ గారు హెచ్చరించుట వింతగ కన్పించుచున్నది.

గాంధీజీ ఈ పరిశ్రమలో నిమగ్నులై ఉన్న ప్రతి ఒక్కనికీ అధమము రోజుకు అర్ధరూపాయి అయినా గిట్టుబాటు కావలెనని నిర్ధారణచేసి ఆ ప్రకారము అఖిలభారత చరఖాసంఘము వేతనముల పెంచునట్లు చేసిరి. ఆ పద్ధతి సంతృప్తికరముగనే సాగినది. ఇద్దరి జరిగిన నాలుగు సంవత్సరములకు ఏదో కనిష్ఠవేతన ప్రమాణము నిర్ణయించవలెనని అధికారులు ఇప్పుడింకా ఆలోచించుచుండుట విపరీతము.

ఆరు సంవత్సరముల యుద్ధ పరిస్థితులవలన చేనేతపరిశ్రమదాదాపు శిథిలమైనది. మగ్గముల కనుకూలమైన నూలు దొరక్కపోవుట, ఆ నూలు అయిననూ ప్రభుత్వ కంట్రోలు ధరకు లభింపకపోవుట వల్ల వేలాది పారిశ్రామికులు నిరుద్యోగులై పోయినారు. నూలు రంగులు అసలే దొరకుటలేదు. వీటన్నింటివలన చేనేతపారిశ్రామికులు దొంగబజారులో అధిక వెలలకు నూలుకొని వస్త్రములను తయారుచేయవలసి వచ్చుచున్నది. ఆ కారణముగ చేనేతవస్త్రముల ధరలను కంట్రోలు చేయరాదని పారిశ్రామిక సంఘములు అందోళన చేయుచున్నవి. ఆ చార్య రంగాగారి వంటి ఆర్థికశాస్త్రజ్ఞులున్నూ ఈ వాదమునే బలపరచుచున్నారు.

"కంట్రోలు కూడదు" అనే నినాదము ఏవిధముగ చూచిననూ సబబుగా కన్పించదు. కంట్రోలు ధరలకు నూలు సప్లయిచేయించవలసినదనీ, సహకార సంఘముల ద్వారా ఈ పంపకము జరిపించవలసిందనీ, మధ్యవర్తుల తొలగించవలసిందనీ, చేనేతవస్త్ర విక్రయ సౌకర్యముల వృద్ధిచేయవలసిందనీ కోరుటను ఎవ్వరూ కాదనరు. మేము అనేక పర్యాయములు ఈ కోరికలను వెంటనే మన్నించవలసినదని ప్రభుత్వమును హెచ్చరించి యున్నాము. చేనేతపరిశ్రమ రక్షణావశ్యకతను అనేక పర్యాయములు ఉద్ఘాటించినాము. కాని చేనేతవస్త్రముల ధరలను కంట్రోలు చేయరాదను నినాదమును నిర్నిబంధంగా ఆమోదింపలేకున్నాము. నూలు ధరలు, తయారు ఖర్చులు యావత్తూ గుణించి కనిష్ఠవేతనముల ప్రకారము కూలీ విధించి సక్రమమైన ధరలను నిర్ణయించుటలో అన్యాయముగాని, అధర్మముగాని ఏమీ లేదు. దొంగబజారులో విపరీత ధరలకు నూలు కొనవలసివచ్చినందుననూ, దొంగ మార్కెట్ లో ధరల నిలకడ లేదు కనుకనూ, చేనేతవస్త్రముల ధరలు కంట్రోలు చేయరాదనుట సహేతుకముకాజాలదు.

ప్రభుత్వము కంట్రోలు రేటుకు నూలును, రంగులను ధారాళముగా సప్లయిఅగునట్లు చూచుట అత్యవసరము. అజీజుల్ హక్ గారు నాగపూర్ లో ప్రకటించిన ఉదారభావములు త్వరలో కార్యరూపమును పొందగలవని ఆశించుచున్నాము.

దాదాపు ఇరవై సంవత్సరముల క్రితము మద్రాసులో చేనేత పారిశ్రామికుల సంఘము వారి వినతిపత్రమునకు జవాబు చెప్పుచూ "విదేశీమిల్లుల నూలుగానీ స్వదేశీమిల్లులనూలుగాని వినియోగించి వస్త్రముల తయారు చేయువారు మిల్లుల దయాదాక్షిణ్యములపై ఆధారపడి యుండవలసి వస్తుంది. కొంతకాలానికి నేతపరిశ్రమ మీచేతులలోనుంచే దాటిపోతుంది. మీరు నాఉద్యమాన్ని బలపరచి వడుకునూలునే ఉపయోగించితే ఈపరిశ్రమ వృద్ధిచెంది సుస్థిరమై మీకు నున్నూ గౌరవప్రదమైన జీవనము ఏర్పరచగలదు" అని చెప్పినారు. అప్పట్నుంచీ పారిశ్రామికులు ఆపని చేసివుండిన నేటిదుస్థితి ఏర్పడకుండెడిది. ఇటీవల పారిశ్రామిక నాయకు లీవిషయమై ఎక్కువ శ్రద్ధవహించుట శుభసూచకము.

పరాజిత జపానుస్థితి

బ్రిటిష్ పత్రికారచయిత ఊహ

లండను, ఆగస్టు 13: పరాజిత జపానులో హర్యాలు ఆత్మహత్యలు విశేషంగా జరుగవచ్చునని దూరప్రాచ్య జేశాల వ్యవహారాలు బాగా తెలిసిన బ్రిటిషు పత్రికారచయిత హాసెల్ టిట్టిమాన్ యీవారం డెయిలీ హెరాల్డు పత్రికలో వ్రాస్తున్నాడు. పోట్సడాము డాక్యుమెంటు పరతులను అంగీకరించమని జపాన్ చక్రవర్తికి సలహా యిచ్చేవారిని ఘోరనేరం చేసినవారుగా తీవ్రవాదులు భావించవచ్చునని ఆయన అంటున్నాడు. అతీవ్రవాదులుచాలాకాలం రహస్యంగా వ్యవహరిస్తూ యుద్ధ నిరాకరణకి పనిచేసేవారిని హత్యచేయటానికి ప్రయత్నించవచ్చు. ఈఉద్యమ కారులమధ్య స్పర్థలు బహుశా అయిదు సంవత్సరాల పర్యంతం ఉండవచ్చునని యీ రచయిత అభిప్రాయపడ్డాడు. జపానులో యీలాంటి తీవ్రవాదులు సుమారు 80 లక్షలమంది యున్నారు. (రా. యి.)

గ్రామోద్ధరణ

ఖాదీదినోత్సవం: శ్రీ విజయమూరి రంగాచారిగారి ప్రసంగం

చెన్నపురి, ఆగస్టు 14: ఆంధ్ర సర్కిలు కాంగ్రెసు సంఘం యాజమాన్యాన నిన్న సాయంత్రం మైలాపూరు రసెడె హాలులో ఖాదీ, కుటీర పరిశ్రమల వినోదసభ జరుపబడెను. అధ్యక్షతవహించిన శ్రీ విజయమూరి రంగాచారిగారు ఇల్లా చెప్పారు: 25 ఏండ్లుగా ఖద్దరనీ గ్రామ పరిశ్రమలనీ గాంధీజీ ప్రబోధం చేస్తున్నాడు. అయితే ఈ ఖద్దరుదేశాన్ని ఉద్ధరిస్తుందా అనే వారు లేకపోలేదు. భారతదేశంలో వ్యవసాయమే ప్రధాన పరిశ్రమ. రైతుకు ఏటేట్ల కాలం చేతిలో పనిఉండదు. అందువల్ల అతనికి ఈ ఖద్దరు గ్రామ పరిశ్రమలు, ఇతర కాలంలో భుక్తిని కలిగించగలవు. నిజంగా ఈ గ్రామపరిశ్రమలే పేదరైతుని ఉదరింపచేవి.

గ్రామాలు స్వయంపోషకాలు గావాలి. దేశంలో పెద్ద పరిశ్రమల నెలకొల్పినంత మాత్రాన దేశదారిద్ర్యం పోదు. యంత్ర బలాన్ని, మనుష్యబలాన్ని పోటీపడకుండా మహాత్ముడు ఒక సమన్వయ మార్గం చూపించాడు. పెద్ద పరిశ్రమల కేంద్రని యంత్రవాంలో ఉంచి కుటీరపరిశ్రమలను గ్రామాల్లో ప్రోత్సహించినట్లయితే నిరుద్యోగమనేది ఉండజాలదు."

శ్రీయుతులు తిప్పరాఘవాచారి, నిప్పట్ట రోశయ్య, ఎస్. కృష్ణమూర్తిగారలు అందరూ నూలువడికాలనీ, ఖద్దరునే ధరించాలనీ నొక్కిచెప్పిన మీదట అభినందనాలతో సభ ముగిసింది.

'మాతృదేవోభవ'

శ్రీ సి. ఆర్. ప్రసంగం

చెన్నపురి ఆగస్టు 11: "స్త్రీలు పురుషులకంటె ఎక్కువవారు. ఇది నేను వేళాకోళముగ చెప్పేకాదు. బిడ్డలను పెంచి జాతి నిర్మాణ బాధ్యతకలిగిన స్త్రీలకు, తల్లులుగా ఎల్లా మెలగాలో, భార్యలుగా ఎల్లా మెలగాలో, సోదరీమణులుగా ఎల్లా మెలగాలో నేర్పాలి. ఆవిధంగా విద్యాబోధన చేయాలి" అని శ్రీ సి. రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రం క్వీన్సు రీసు కళాశాలలో మాట్లాడుతూ చెప్పారు.

"స్త్రీలు విగుణులివి, పురుషుల విగుణులివి అని సృష్టిలోనే భగవంతుడు వ్రాసిపెట్టాడు. నిజముగా బిడ్డను కని, పెంచి, పెద్దచేసే భారం అపారమైనా ఇప్పటి విద్యాలయాల్లో అదేమీ బోధించడంలేదు. పూర్వకాలంలో స్త్రీ విద్య సహజంగా రూపు తీర్చారు. ఇప్పుడు అంతా కృత్రిమంగా తయారైంది. పాఠశాలల్యలనుంచి దిగుమతి అయింది. హాస్టల్సు అనే కూపాల్లో ఆడపిల్లలను పెట్టి కాపాలాకాసే బదులు ఇళ్లలోనే గృహకృత్యాలన్నీ నేర్పుకుంటగా, విద్యాభ్యాసం చేయించడం మంచిది.

"ఆడవాళ్లకు ప్రత్యేక విద్యా విధానం ఉండాలంటే, బాలురనూ, బాలికలనూ విడదీసినట్లు కనిపించవచ్చు. సహవిద్యకు నేను విరోధిని కాను. కనీసం చదివికొన్ని తప్పులు చేస్తే బుద్ధిరావచ్చు. సహవిద్యకు తగిన యోగ్యత వారికి నీకికి వచ్చినవాడే ఏర్పాటు చెయ్యాలి. ఉద్యోగం చేద్దామా, పెళ్ళి చేసుకుందామా అనే డోలాయమానస్థితికూడదు. పెళ్లి చేసుకోవాలనే చాలా భాగం ఆడపిల్లలు అనుకోవాలి. అయితే అసాధారణ సందర్భాలు ఉండవచ్చు. దానికి మనమేమీ చెప్పలేము. వివాహమంటే మూడ్నాళ్ల ముచ్చట గాదనీ, బ్రతికి ఉన్నన్నాళ్లూ ఉండే సంబంధమని గ్రహించాలి. మంచి ఇంజనీరుగానూ, డాక్టరుగానూ రాణించవచ్చుగాని మంచి భార్య భర్తలు అనిపించుకోవటం కష్టం. అంతర్వర్ణ వివాహాలు కూడా చేసుకోవచ్చు. నే చెప్పిన ప్రకారమైతే మీరు చరిత్రను అధ్యయనం చెయ్యడమే గాక చరిత్రనే సృష్టించగలరు." అని రాజగోపాలాచారిగారు చెప్పారు.

ఫ్రెంచి కాలనీలగూర్చి ఫ్రెంచి మంత్రివర్గనిర్ణయం

లండన్, ఆగస్టు 12: ఫ్రెంచి సామ్రాజ్యంలోని వలసరాజ్యాల విషయంలో ఏవిధమైన ప్రభుత్వాధికార పద్ధతిని అవలంబించవలసినదీ విషయమై ఫ్రెంచిప్రభుత్వ మంత్రివర్గము నేడు యీ క్రింది రీతిగా నిర్ణయము చేసింది.

బ్రిటిషు సామ్రాజ్యంలో వేర్వేరు స్వపరిపాలిత అధినివేశ రాజ్యాలు ఏర్పాటు చేయబడినవి. కాని ఫ్రెంచి సామ్రాజ్యంలోని కాలనీలన్నియు ఒక్కటే ఫ్రెంచి యూనియనుగా మనవలెనని ఫ్రెంచి మంత్రివర్గం నిర్ణయించింది. ఆయా రాజ్యాలలో ఫ్రెంచి ప్రభుత్వం విడిచిపోగానే ఫ్రాన్సుతో ఎక్కువ సంబంధం లేకుండానే పాలకులు. కాని, ఆయా ప్రాంతాలను ఫ్రెంచివారు తమ వలసరాజ్యాలుగా భావించి వృద్ధిలోనికి తెస్తారు. బ్లాపు ఆఫ్రికాలో ఫ్రెంచి భాషలోనే ప్రజలకు చదువు నేర్పుతున్నారు. ఇండోచీనాలోని స్వయంపాలనలను చదువు నేర్పుటకు ప్రయత్నించారు. కాని, ఫ్రాన్సులో ఉన్న విద్యావిధానం అక్కడ కూడా కలిగేటట్లు చెయ్యాలి.

ఫ్రెంచివారి సామ్రాజ్యంలోని విభిన్న రాజ్యాల నివాసుల ప్రాతినిధ్యంగల ప్రజాప్రతినిధి సభకు (అదేగా ఫ్రెంచి పార్లమెంటు) ఎన్నుకోబడే సభ్యులసంఖ్యను 600 నుండి 608 కు తగ్గించవలసివచ్చింది.

"మార్షలు పెటానుకు మరణశిక్ష విధించాలి"

పబ్లికు ప్రాసిక్యూటరు వాదనముగింపు

ఈవారంలో తీర్పు చెప్పబడును

పారిసు, ఆగస్టు 12: పిట్లరు అధికారమునకు లోబడి ఫ్రాన్సు ఉన్నటువంటి దినములలో ఫ్రాన్సులోని విషప్రభుత్వ పీఠమునకు అధిపతిగా వ్యవహరించిన మార్షలు ఎఫిలిప్ పెటాను ఫ్రాన్సుకు ద్రోహము చేసినాడనియు, ఈ దేశద్రోహికి మరణదండన విధింపవలసినదనియు నేడు పబ్లికు ప్రాసిక్యూటరు వాదించి తన వాదనను యీ రీతిగా ముగించాడు.

ఫ్రాన్సును గౌరవహీనంగా జర్మనీకి బానిసగా చేసినవాడు యీ మార్షలు పెటాను. ఇతడు అక్షరాజ్యాలకు సప్లయిలుచేసి సహాయం చేశాడు. ఫ్రెంచి సోల్జరులకు జర్మను దుస్తులను తొడిగించి అవమాన పరిచాడు. 1,50,000 మంది ఫ్రెంచి సైనికులను తుపాకులతో కాల్చి చంపించాడు. 5 లక్షలమందిని నిర్బంధనవిధిగా జర్మనీలో పనిచేయుటకై కూలీలుగా పంపించాడు. 1,10,000 మంది ఫ్రెంచివారిని దేశాంతర ప్రవాసాలకు పంపించాడు.

ఈవిధంగా ఫ్రాన్సు తిరిగి తలయెత్తుకొని బ్రతుకుటకు వీలులేకుండా ఘోరమైన అపచారాలు చేశాడు. ఇతడు చేసిన అపచారమును క్షమించుటకు వీటులేదు. ఇతనికి న్యాయశాస్త్రంలోఉన్న అత్యధిక శిక్షను విధించవలసినదే.

మార్షలు పెటానుగారికి ఏమని శిక్ష విధింపబడునో, ఏమని తీర్పు చెప్పబడునో దేశమంతటను రేడియోల ద్వారా సెల్లడి అనుటకొరకై కోర్టులోనే మైక్రోఫోను ఏర్పాటు చేయబడినది. ఈ వారంలోనే తీర్పు చెప్పబడును.

మార్షలు పెటానులేరపు న్యాయవాది రేపు తనవాదన ప్రారంభించి చెప్పును.

మార్షలు పెటాను ఇప్పుడు 87 సం॥ల వయస్సువాడు. దనుకటి అయిరోపా సంగ్రామకాలమందు కట్టకడపటి ఘోర రణరంగమైన వెర్డనుదగ్గర ఫ్రెంచి సేనలను నడిపించి గెల్పొందిన ధీరుడితడు.

పబ్లికు ప్రాసిక్యూటరు ఆండ్రి మార్నెటుగారు మొదటి ప్రపంచ సంగ్రామానంతరం టూటూహారికి శిక్ష విధింపజేసియున్నారు.

సత్యార్థ ప్రకాశికపై అంక్ష

పుస్తకమంతటికి వర్తించును

కరాచీ, ఆగస్టు 12: సత్యార్థ ప్రకాశిక 14 అధ్యాయములు అరబ్బీ, సింధీ, ఉర్దూ ఇంగ్లీషు, పర్షియన్ భాషలలో ముద్రించు విషయమునను, ప్రచురించువిషయమునను వుండిన నిషేధమును మార్చుచు యిటీవల సింధు ప్రభుత్వమువారు ప్రకటన గావించియుండిరి. మార్చబడిన ఉత్తరువు 14 వ అధ్యాయము కల గ్రంథ మంతటిని సదరు భాషలలో ముద్రించుటను, ప్రచురించుటను నిషేధించుచున్నదని నేడు సింధు హోంశాఖామంత్రి మీర్ సలాకాన్ ఆలీగారు పత్రికల వారితో మాట్లాడుచు చెప్పిరి.

హరిజన సేవకు ఒక లక్ష 27 వేలు గ్రాంటు

వార్ధా సంజి, ఆగస్టు 13: హరిజన సేవాసంఘ కార్యనిర్వహకులువారు నేడు సమావేశమై వారు సంఘ కేంద్ర కార్యాలయమునకు 1945-46 సం॥ మునకు రూ 1,27,158 రూపాయలు బడ్జెటును ఆమోదించిరి. గత సంవత్సరపు లెక్కలను గూడ ఆమోదించిరి. అధ్యక్షుడు శ్రీ ఘనశ్యాము బిర్లాగారు రాకపోవుటచే సభకు శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ గతి అధ్యక్షత వహించెను. మైసూరు సర్కారువారిచ్చిన బడ్జెటు మొత్తములో ఢిల్లీ హరిజన ఉద్యోగశాలకు 62,697 రూపాయలు, డెల్టాన్ దగ్గరనున్న కస్తూరాగాంధీ బాలికాశ్రమమునకు 26,271 రూపాయలు చేరియున్నవి. సబర్మతీ హరిజన కన్యాశాలకు వార్షిక గ్రాంటు 9 వేల నుండి 12 వేల రూపాయలకు పెంచబడినది.

హరిజన సేవాసంఘ సెంట్రల్ బోర్డు రేపు బజాజ్ వాడీలో సమావేశమగును. రేపు మధ్యాహ్నము 3 గంటలకు సేవాగ్రామంలో గాంధీమహాత్ముడు బోర్డు సభ్యుల సభలో ఉపన్యసించును. మహాత్ముని సూచనలను దృష్టిలో నుంచుకొని వారు కార్యకలాపముల విషయమై చర్చించుటకు హరిజన్ సెంట్రల్ బోర్డు బుధవారంనాడు సమావేశమగును. (ఆ. ప్రె.)

సమాచారియాలో రష్యను పురోగమనం

సుంగారు - ఉస్సూరీ నదుల మధ్య 25 మైళ్లు ముందంజ

మాస్కో, ఆగస్టు 13: మంచూరియాలో రష్యను సేనలు (1) హులాలిన్ (2) షాయిబుల్లు (3) టెంఘా అనే రైల్వే స్టేషనులున్నూ మరికొన్ని పట్టణములున్నూ రష్యనుల వశమైనవి. సుంగారు నదికిన్ని ఉస్సూరి నదికిన్ని మధ్య రష్యనుసేనలు సుమారు 25 మైళ్లు ముందంజవేసి హాటుసూ అనే పట్టణమును ఆక్రమించాయి. ఇది ఘాచీకు దక్షిణముగా 12 మైళ్ల దూరంలోఉండే.

ట్రాన్సు బైకాలువద్దనున్న రష్యను సేన హాలూనుఆర్జాను అనే పట్టణమును ఆక్రమించింది. ఖింగాను పర్వతపంక్తిని దాటి (1) ఫోలూన్సు, (2) జమ్లినా గో, అనే రైలుస్టేషనులను ఆక్రమించినవి, థైలాగు- హార్బిను రైలుమార్గము వెంట ముందుకు పోయి మెందూసు అనే రైలుస్టేషనును ఆక్రమించింది. రష్యనువిమానాలు మంచూరియాలోని రైలుమార్గముల మీద బాంబులు వేసి ఆ రైలుమార్గములను ఛేదించుచున్నవి.

చైనా కమ్యూనిస్టుసేనలు పోరాడుచున్నవి

అపుటక్ మంగోలియా నుండి కొన్ని రష్యను సేనలు జెహోలు పరగణాలోని లిస్సీపట్టణ సమీప ప్రాంతమునకు చేరినవి. జెహోలు పరగణా జపాను ఆక్రమిత ప్రాంతంలోనిది. దీనిని చేరాకుమారుడు పాలించుచున్నాడు. ఇతడు చెంగిస్ఖాను సంతతివాడు అంటారు.

చైనా కమ్యూనిస్టు సేనలు కాల్గారు వద్ద జపాను సేనల నెదిరించి పోరాడుచున్నవని తెలియుచున్నది.

4 రోజులలో 200 మైళ్ల పురోగమనం

గత 4 దినములలో రష్యనుసేన 200 మైళ్లు ముందుకుపోయినది.

మంచూరియాలో జపానువారికి ముఖ్యమైన రైల్వే కేంద్రం హార్బిను. భక్కడివారికి అనేక సామగ్రులను సప్లయిచేసే పెద్ద డిపోలు కలవు. ఈప్రాంతంలోని జపానువారు సామాన్య పౌరులదుస్తులలో నేతిరుగుచున్నారు. రష్యను పైనికులపై చాటుమాటుగా పొంకనుంచి తుపాకులు కాలుస్తున్నారు.

చైనా వాయవ్య ప్రాంతంలో ఉన్న చైనా కమ్యూనిస్టు సేనల ఆటూకు సేనాపతియగు మావోటేగారు తమ సేనలతో జపాను సేనలనెదిరించి పోరాడుచున్నారు.

సాకాలిన్ దీవిపై రష్యను సేనలు

రష్యనుసేనలు సాకాలినదీవిలోని దక్షిణ భాగంలో అనేస్టుబుద్ధ దిగినవి. దక్షిణ కోస్తాలో ఎసుటోమోవద్ద కూడా దిగినవని జపాను వార్తాసంఘం ప్రకటించింది.

ముఖర్జీగారి ఉపన్యాసము

(1 వ పేజీ తరువాయి)

ఏకకూటం కావలెనని ముఖర్జీగారు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెసు, మహాసభ, హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రిస్టియన్లు అందరు ఏకత్రేణిలో నిలబడి స్వాతంత్ర్య సమరంలో పాల్గొనాలి.

దేశంలో అమలుజరుపుతూ ఉన్న నెహ్రూ 93 పరిపాలనను రద్దుచేయవలసినదనీ, ఇట్టి పరిపాలన నానాటికి దుస్సహం అవుతోందనిన్నీ ముఖర్జీగారు చెప్పారు. వెంటనే రాష్ట్రాలలో అన్నిపార్టీల సహాయంతోనూ సంయుక్త మంత్రివర్గాలు స్థాపించవలసినదనీ, కేంద్రంలో అన్ని ముఖ్య రాజకీయ వర్గాలయొక్కయు ప్రాతినిధ్యం బహుభారతీయ కార్యవర్గాన్ని నిర్మించవలసినదనిన్నీ వారం కోరారు. హిందూమహాసభ మత సంస్థకూ అన్న ప్రశ్నకు ముఖర్జీగారిలా సమాధానమిచ్చారు. ముస్లిము లీగును ఏ విధంగా మత సంస్థఅని అనకూడదో అదేవిధాన మహాసభనుకూడా మత సంస్థఅని అనరాదు; కాని హిందూ మహాసభయొక్క రాజకీయాశయాలతో చాలమంది ముస్లింలు ఏకీభవించడంచేత మహాసభ ఒకవిధంగా అఖిలభారతసంస్థ కూడా అవుతుంది. లీగును, ముస్లింలందరకూ ప్రాతినిధ్యం వహించే అధికారున్నదా అన్న ప్రశ్నకు ముఖర్జీగారిలా చెప్పారు: "ఈ ప్రశ్నకు సమాధానం ముస్లింలే కలుగుచున్నారు. లీగును, విరుద్ధమైన రాజకీయ ప్రణాళికల నవలంబించే అనేక ముస్లింసంస్థలున్నవి."

ప్రత్యేక నియోజకవర్గాల విషయమై వేసిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, మత పైమ్యమ్య విషయాన్ని మనలో కెక్కించినది బ్రిటిషు ప్రభుత్వమేనని, దేశం స్వాతంత్ర్య లక్ష్యాన్ని సమీపించకపోతే ప్రత్యేక నియోజకవర్గాలు నడ్డకావలసినవి ముఖర్జీ

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

సామానులకు గుర్తులు వేయుట

సరిపడు, పొట్లాలు సరియైన అడ్రెసుకు రవాణా కాకుండ తప్పురవాణా కావడమువల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుచున్నవి. సరిగా రవాణా కాకపోవడము చాలవరకు సామగ్రులు పంపువారు, రవాణా చేయుటకుముందు, సామానులపైన సరిగా అడ్రెసువ్రాయకపోవడము, పాతగుర్తులు, అడ్రెసులు పూర్తిగా చెరిపివేయకపోవడము కారణములై ఉన్నవి.

2. ప్రజలకు ఈ యిబ్బంది తొలగించవలె నని రైల్వేవారలు శ్రద్ధ వహించియున్నారు. ఈ యుద్దేశముతో యింపుమూలమున తెలియపరచున దేమనగా: 1945-వ సం॥ సెప్టెంబరు 1-వ తేది లగాయతు

(i) సామానులమీద యింగ్లీషులో స్పష్టముగాను పూర్తిగాను సామానులు చేరవలసినవారిపేరు, ఇనీషియల్ లేదా స్వంత మార్కులు, చేరవలసినస్టేషను వ్రాయనిచో రవాణాకు ఏసామానును తీసికొనబడదు.

(ii) తోళ్లసంచులు లేక కట్టలు, పండ్లు లేక తూరగాయల బుట్టలు, నూనె మఱియు నెయ్యి పాత్రలు, సరిగా గుర్తులు వేయుటకు వీలులేని యిరుప కడ్డీల కట్టలు లేదిశర సామానులకు, తోలుతోగాని లోహముతో గాని, కొయ్యతో గాని ఒక బిళ్ల ప్రతి కట్టకు లేదా సామానుకు, సరుకు సంపించే స్టేషనువద్ద, సామగ్రులు పంపువారు కట్టి పైన చెప్పిన గుర్తులు వ్రాయవలెను.

3. పూర్తి వాగన్ బరువుకు సరిపోని సామానుల కన్నిటికిని, మఱియు ఒక గేదినుంచి మఱియొక గేదుకు సామానులు మార్చవలసినపుడు పూర్తివాగను బరువుకు సరిపోయినను అట్టిసామాను లన్నిటికిని పై సూచనలు వర్తించును.

అట్లు ఒక గేదినుండి మఱియొక గేదుకు సామానులు మార్చనవసరము లేని యెడల పూర్తివాగను బరువుకు సరిపోయిన సామానులలో కనిపడకుండు నూటికి పడిసామానులకైనను పై చెప్పిన గుర్తులు వేయవలయును.

4. ఈ నిబంధనలు క్రొత్తనికాపని ప్రజలకు జ్ఞాపక మెరుగుటకుమాత్రమే. గత కొన్నిసంవత్సరములుగా యీ మరమతులను కఠినముగా అమలుపరచుటకు నిర్బంధించలేదు. కాని ప్రస్తుత పరిస్థితులవలన యీ నిబంధనలు ముఖ్యముగా ప్రజలు అనుసరించునట్లు చేయుట అత్యవసరమైయున్నది. కావున ప్రజలు పూర్తిగా తోడ్పడెదరని ఆశింపబడుచున్నది.

మెట్రిక్యులేషన్ పరీక్షకు పోవు యౌవ్వనులకు హెచ్చరిక మానమైన జీవితము

☆ మీరు పరీక్షలో ఉత్తీర్ణులైనను, కానున్నప్పటికి రాయల్ ఇండియన్ నేవిలో, భారత సైన్యములో రాయల్ ఇండియన్ వైమానిక దళములో చేరిన మీభావిజీవితమునకు తోరణచే కూర్చిన దారిగుడుగు.

☆ ఉన్నత సాంకేతిక (టెక్నికల్) విద్యను అభ్యసించవలెనన్ని ఎక్కువ డబ్బుఖర్చుగును. అయితే భారతరక్షణ శాఖలు మీకు వుత్తమ విద్యను ఎట్టి ఖర్చులేకుండ నేర్పగలవు విద్యార్థిసకాలమునందే మీకు మంచి జీతము ఇవ్వబడును.

☆ మీకు యోగ్యతను, పనిచేయు ఉత్సాహమును, దేహదారుఢ్యమును సంపాదించుటచేత, యుద్ధానంతరము టెక్నికల్ స్పెషలిస్టుగాఏసివిలియన్ కార్మికోద్యోగములలోనైనను చేరుటకు యోగ్యుడుగానుందుడు.

☆ శిక్షణ పొందినతరువాత మీకు అందుచేత మిమ్ములను ప్రవీణులుగా చేయును.

ఇట్టి అమోఘమైన తరుణమును పోగొట్టుకొనకుడు

ఈక్రింద కనుబరచిన విలాసములలోనేవానికైనను వ్రాసి ఇతరవిషయములను తెలుసుకొనవచ్చును.

నుర్రాసు: పురుచ్చేట వైస్రాయి, హాంటురోడ్.
వెంకటూరు: కుబ్బాన్ రోడ్.
తిరుచునాపల్లి: మధుర రోడ్.
బెజవాడ: బందర్ రోడ్.
వేలూరు: 15, ఆఫీసర్స్ వైస్రాయి.
హైదరాబాదు: గాంధీ స్క్వేర్.

AAA 183

18 రకాల శుక్రము, బొల్లి, సెగ, ప్రమేహ, గుదాయి రోగాలకు

"లెప్పర్ క్యూర్" (రిజిస్టర్డ్)

రంగాన్నిచ్చునట్లు ఇంగ్లాండు కంటికి ఇచ్చునట్లు కనుపడుతోంది!!

H. O. నాథేరు R. S. } లక్ష్మీ & కో., (రిజిస్టర్డ్) 2/183, జార్జ్ టౌన్, మద్రాసు.

స్వాతంత్ర్య పోరాటానికి కొత్తపథకం తెచ్చాం

ఈ సారి స్వరాజ్యం నిశ్చయం

విజయనగరంలో ప్రకాశంగారి ఉద్బోధ

విజయనగరం, అగస్టు 11: నిన్న ఉపయం ప్రకాశంగారు నిచ్చేనిపుడు కాంగ్రెసు ప్రముఖులు, విద్యార్థి కాంగ్రెసువారు, పురప్రముఖులు స్టేషనువద్ద పంతులుగారిని సత్కరించి పెద్ద ఊరేగింపుతో తీసుకువచ్చారు.

విద్యార్థి కాంగ్రెసు ఆఫీసును, రామనారాయణ స్మారక పటమందిరమును పెళ్లిచూచి ఆ పైన కస్తూర్బా గ్రంథాలయంలో విద్యార్థుల సభలో ఉపన్యసించారు.

గాంధీ-ఇర్విన్ ఒడంబడిక వృత్తాంతమును ప్రస్తావించి అది ఎట్లా నీళ్లుకారిపోయినది వివరించారు. కాంగ్రెసు చరిత్రను ప్రథమంనుంచీచెబుతూ, అదిజాతీయ సంస్థ ఎలాగైనదీ సభాంధోళనా కార్యక్రమంపోయి ప్రభుత్వాన్ని ధిక్కరించే శాసనోల్లంఘన కార్యక్రమం ఎలా వచ్చినదీ తెలిపి "యెహుడైనా నాయకులకల్లనే స్వాతంత్ర్యంరాదు. నాయకులకుండేశక్తి, నిశ్చయము ప్రజలలోకి ప్రవేశించా" లన్నారు.

"ఇంతకాలం యీసారిలాగా యెన్నడూ జైళ్లల్లో లేము. కాంగ్రెసు పడిపోతుందని, చితికిపోతుందని నాశనమై పోతుందని అనుకున్నారు కాబోలు. ప్రభుత్వంవారు కాంగ్రెసుకు వ్యతిరేకంగా బ్రహ్మాండమైన ఉద్యమం నడిపారు. ఎంతయిస్తే అంతేపుచ్చుకొనేవారుంటే దేశం ఏమౌతుంది. అలాంటివాళ్లు ఉండబట్టే ఇంతకాలం జెయిళ్ళల్లో ఉండవలసి వచ్చింది. అయినా మేము నిశ్చయం వీడలేదు. పట్టువిడవలేదు"ని ప్రకాశంగారు వెల్లడించారు.

ఇంకా పంతులుగారిలా చెప్పారు.

"అయితే మేము పట్టిచేసులతో రాలేదు. మరొక స్వాతంత్ర్య పోరాటానికి పథకం తెచ్చాం. పాతవి వేరు. ఈ కొత్తది వేరు. ఇదెక్కడా రాసిపెట్టలేదు. మాన్యువియాల్లో పెట్టుకు వచ్చాం-ఈసారి స్వాతంత్ర్యం నిశ్చయంగా వస్తుంది. ఈసారి పోరాటంలో జైళ్ళకు పోవడాలు అవసరమాలు మరి ఉండవు.

"నిస్సహాయతవలన మహమ్మదీయులలో రావలసినంత మార్పు వచ్చింది" అన్నారు.

1942 ఆగస్టు సంఘటనలను గురించి మాట్లాడుతూ "నాయకులు లేనిసమయంలో కార్యక్రమం లేకపోయినా ఆరుమాసాలు దేశం అగ్నిహోత్రంలో నిలబడింది. ఇదంతా ప్రజలలోని చైతన్యమే. ఇలాంటి చైతన్యం పొందిన జాతి స్వాతంత్ర్యానికి ఎంతో దగ్గరగా ఉన్నదన్నమాట. ఆంధ్రులు ఎనరికీ తీసిపోలేదు. ఉత్తరాన పాటలీపుత్రం మొదలుకొని పడమట బొంబాయి మొదలుకొని దక్షిణాన కావేరివరకు సామ్రాజ్య మేలిన జాతిమనది. చిరకాలం రాజ్యమేలిన వాళ్ళం. కోలుకోటానికి కొంతకాలం పడుతుంది. భారత స్వాతంత్ర్య పోరాటంలో మన స్థానాన్ని నిలబెట్టుకోవా"లని ప్రకాశంగారువిద్యార్థులను హెచ్చరించారు

సాయంత్రం విజయనగరం కాలేజి యూనివర్సిటి స్టూడెంట్సు చేసిన సభలో ప్రకాశంగారు ఉపన్యసించారు. ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం అయ్యరుగారు ప్రకాశంగారిని పరిచయం చేస్తూ మహా నాయకులలో నీరొకరు, నీకు సందేశం అవసరమన్నారు.

ప్రకాశం గారు ఉపన్యాసధోరణిలో యిలా చెప్పారు. "బ్రహ్మాండమైన సమరం సాగించాం. ఇంకా ఆ సమరం కొనసాగించాలి. విద్యార్థులు గొప్పగా పాల్గొనాలి. ఇపుడు ఎన్నికలకు ప్రజలను సిద్ధంచేయాలి. ముస్లిములను జాతీయ తత్వపుకు మరల్చాలి. మతంకులంవేరైనా జాతి వేరుకాదు. మన మందరం, కలిసి ముస్లిం సమస్యను ఎంత త్వరగా పరిష్కరిస్తే అంతత్వరగా రాష్ట్రపతి మౌలానా ఆజాద్ కలాం ఆజాద్ గారిని పిలుస్తాను. మన రాష్ట్రంలో ముస్లిముల పరిస్థితి ఆయనకు చూపుతాను.

మన దేశంలో మనం నిజమైన వైకుంఠ రాజ్యాన్ని స్థాపిస్తాను. మన దేశానికి దనికిపట్టే కీర్తిని మనము స్థాపించుకుంటాము. ఈనాడు విద్యార్థులైన మీరే ఆ రాజ్యాంగాన్ని నడుపుతారు. జాతీయ భావాలతో జాతీయ సిద్ధాంతాలతో మీ హృదయాలను నింపుకోండి. ముందు ఎంతో పోరాటం ఉన్నది అని ప్రకాశంగారు విద్యార్థులను హెచ్చరికచేశారు.

జాతీయ వారోత్సవాలు

అంధ్ర కాంగ్రెసు ఆధ్యక్షులు, గ్రామ పరిశ్రమల వారోత్సవం నిమిత్తం పంగానాపల్లిగారి అధ్యక్షతను రేపటి హాలులో ఏ తేదీ సాయంత్రం 6 గంటలకు బహిరంగసభ జరుగుతుంది.

'స్వరాజ్యం వస్తున్నది'

ఉత్తర విశాఖ సంచారంలో

ఆంధ్రకేసరి ప్రబోధము

శ్రీకాకుళం ఆగస్టు 12: శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులుగారు నిన్న ఉత్తర విశాఖ సంచారంప్రారంభించారు. జిల్లా కాంగ్రెసునేతలు కొందరు విజయనగరం వరకుపోయి తోడ్తెచ్చారు.

మధ్యదూని స్టేషనులో తొగరాం, పూశాడి మలవలస గ్రామాలవారు పంతులుగారిని కానుకతో సత్కరించారు. తొగరాం గ్రామస్తులు అప్పు అప్పారావుగారు స్వయం వశికనేసిన అంగీకుట్టను సమర్పించారు. కొద్దిసేపు ప్రకాశంగారు రాజకీయాలను గూర్చి ముచ్చటించారు.

చికాకోల్ రోడ్ స్టేషనులో జిల్లా కాంగ్రెసు కార్యదర్శి బి. వి. రత్నంగారును, బి కృష్ణమూర్తిగారును పంతులుగారిని సత్కరించారు. సుమారు వెయ్యిమంది బాంధవాయిద్యాలతో స్వాగతం చెప్పారు.

ఆముదాలవలస పౌరులుకానుక ఇచ్చారు. బహిరంగసభలో గంటసేపు ప్రకాశంగారు ఉపన్యసించారు.

సాయంత్రం శ్రీకాకుళం చేరి ఇక్కడికి 16 మైళ్ళ దూరమున్న కళింగపట్నం పోయి, అక్కడి బర్మా కాందిశీకుల కష్టాలను తెలుసుకున్నారు.

తిరిగి శ్రీకాకుళంలో ఊరేగింపు అనంతరం టౌన్ హాలులో ఉపన్యసించారు. శ్రీకాకుళం పౌరుల తరపున మ్యునిసిపల్ చైర్మన్ బి. వి. ఆర్. చెట్టిగారు? పట్టణ కాంగ్రెసు తరపున బి. కృష్ణమూర్తిగారు స్వాగతపత్రాలు సమర్పించారు. శ్రీకాకుళం డివిజన్ ప్రజల తరపున బెండి కూర్మనాయుడుగారు, తాళూరురామకృష్ణరావుగారి సందేశం చదివారు. ప్రజల తరపున బలిజేపల్లి నాగేశ్వర శాస్త్రిగారు కానుక సమర్పించారు. ఉపన్యాసం అరగంటసేపు సాగే సరికి వర్షం వచ్చింది. అయిరప్పటికి సుమారు 3 వేలమంది ప్రజలు కర్లన్ హాలులో కిక్కిరిసి కూర్చొని ఉపన్యాసం చేయగోరారు. కాంగ్రెస్ స్వరాజ్యం కోసం చేసిన పోరాటాలు, 1942 ఆగస్టు సంఘటనలు మొదలైన చరిత్ర అంతా సింహావలోకనం చేశారు. ఆరునెలల్లో స్వరాజ్యం వస్తున్నది. సంతోషంగా ఉండండి అన్నారు. ఎన్నికలు వస్తున్నవి. జాతీయ ముస్లిములను సంఘటించవలెనని హెచ్చరించారు.

మదరాసు రేడియో

ఆగస్టు 16 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 ఆర్. సరస్వతి (ఫిడేలు) మ॥1-0; సా॥ 5-30 యస్. జయలక్ష్మి. మ॥ 2-30; రా॥ 10-0 టి. వి. సుందరరాజన్. మ॥ 3-0; హైస్కూలు పిల్లలకు తెలుగులో ప్రసారం. సా॥ 6-50; రా॥ 8-30 ఆర్. రామానుజ అయ్యంగార్ (వీణ) సా॥ 7-15 యస్. శంకరన్. రా॥ 8-0 రాక్షమహాల్ (తెలుగు నాటిక.)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులోవార్తలు. సా॥ 7-0 జపాను పతనసోపానాలు - అమిత దురహంకారము. రా॥ సా॥ జి. రామిరెడ్డి ప్రసంగం. సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0; డి. ఆర్. కళ్యాణకృష్ణయ్యర్ (వీణ) సా॥ 6-0 కే. సి. సుబ్రహ్మణ్యం. రా॥ 8-0 యం. కే. గోవిందరాజ భాగవతర్. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, అగస్టు 14:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-8 ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషినప్పు డిటో ఆఫీసువెల 76.12-0 77-0-0 వేరుసెనగనూనె (ఇండియా కాండి 500 పౌను గంది) 1-8 చెక్కు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (పేల్సూరుకో నకా) రు. 163-0-0 పెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1-8 స్టాకులేదు కొప్పరి కాయలు (సిలోనురకం) 1100-8 130-0-0 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలెవరి) ఎక్సు పెల్లరు వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులగంది 200-0-0 పత్తి: కాప్పు రు 52-6-1 53-0-4.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు సవరను 1-8 (రిజర్వుధర) 51-0-0 పెట్టా బంగారు తులం 73 12-0. పీనువెండి తులము 100-8 (రెడి) 134-0-0 తులం వెండి 1-8 1-6 0

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, అగస్టు 13:

వేరుసెనగలు కొరోమాండల్ పప్పు - ఇండియా తూర్పుకోస్తా సరుకు ఒన్ను 1 8 నామకం

విన్నుధర	నేటి ధర
పా. 35-10-0	పా. 35-10-0

ఇదే పశ్చిమకోస్తా సరుకు ఒన్ను 1 8 నామకం

పా. 35 10-0	పా 35-10-0.

సేవ

సేవయే మా ముఖ్య సంకల్పము.

సౌత్ యిండియా కో-ఆపరేటివు యిన్సూరెన్సు సొసైటివారు అసాధారణమైన సుగుణములు గల అనేక రకముల పాలిసీలను జారీ చేయుదురు. సరసమైన రేట్లలో ఉత్తమమైన రక్షణ, పూచీ కోరేవారందరు మాతో సంప్రదించ కోరుచున్నాము.

సెక్రటరి,

సౌత్ యిండియా కోఆపరేటివు ఇన్సూరెన్సు సొసైటి లిమిటెడ్,

పోస్టు బాక్సు నెం. 182

ఆర్మీనియన్ వీధి, మదరాసు.

సేవ - భద్రత - పటుత్వముల చిహ్నము.

FREE FREE FREE

YOUTH & MARRIAGE PROBLEMS

వివాహమైన ఏ స్త్రీ గాని పురుషుడు గాని వైవాహికసమస్యల గురించి తమకు పూర్తిగా తెలియనిదో క్షేమముగా నుండ గలరా? ఈ రోజులలో స్త్రీపురుషు లనేకులు తమ ఆరోగ్యమును ఆనందమును పోగొట్టుకొనుచున్నది కేవలము విషయపరిజ్ఞానమున వారు ఒక తరము వెనుకబడి యుండుటచేతనే. ప్రజల యోగక్షేమమునకై మేము మా పుస్తకములో సంతానము కోరిన వ్యవధిని కలుగుట, వివిధ వయసులలో పటుత్వము కాపాడుకొనువద్దతులు. మీ అంగ నిర్మాణమందలి లోపములను జయించు మార్గములు. స్త్రీపారిశుద్ధ్యము మొదలగు వివాహ సమస్యల గురించి ఆధునిక శాస్త్ర పద్ధతులను తెల్పియున్నాము. సార్థక మగు వివాహము. సంతోషకర మగు మగతనము, జవసత్వ సంపూర్ణమగు ఆరోగ్యములకు మూలాధార మగు మానవజీవితాంశమును గురించి తెలిసికొనుటకు ఈ పుస్తకము నుపయోగించు కొనవలసినదిగా ప్రజలను మనఃపూర్వకముగా కోరుచున్నాము. విజ్ఞానభరితము నీ పుస్తకము మీకు ఉచితముగా పంపగలము. చూపు వ్రాయండి.

HYGIENIC PRODUCTS,
P.O. Box 145, Fort, Bombay.

దూది నూళ్లు

5,00,000 కండెలు — గట్టిదనమునకు, నమ్మకమునకు యొక్క పరీక్ష — 80 నెంబరు వరకు.

చేయబడి మదుర మిల్సు నూళ్లు వాటి నాణ్యతనలను శ్రేష్ఠమైన విగా రుజువుచేయబడినవి.

మదురమిల్సు కంపెనీ లిమిటెడ్.

మిల్లులు

మధుర, ట్యూటికారన్, అంబాసముద్రము

మేము సప్లయి చేయునవి

నేత, అల్లిక ఫ్యాక్టరీలకు అన్నిరకముల గ్రే యారన్సు.
మేము నేత నేయము.

మా ప్రత్యేకతలు:

ఒంటినూలు - జంట నూళ్లు - చీజ్ యారన్సు
పడుగునూలు - కోఆయారన్ - కార్డుయారన్
కోంబ్డుయారన్సు - వగైరా.

మేనేజర్సు:

మెసర్సు ఏ. అండ్ ఎఫ్. హార్వే, లిమిటెడ్.
మర్చంట్సు అండ్ కాటన్ స్పిన్నర్సు.

మీ అదృష్టంలో ఏమి వ్రాసియున్నది!

మీరు వక్క సంవత్సరములోగా ఘటిల్లే సుభాసుభ సమాచారాలను అవి రానున్న సమయమున కంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే వక కార్డుమీద మీయొక్క అడ్రసు, ఎదోవక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంటే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతులసౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగండ్లి, భూమి లేక ఆస్తి వలని సుఖము, ఎవరితోనైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవళంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకార్డు చేరినతేదీ లగాయతూ వక సంవత్సరంలోపల ఘటిల్లేవాటినీ వివరంగా అనగా మాసక్రమముగా వర్ష ఫలమును వ్రాసి కేవలం ఒక్కరూపాయి పావలాకు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. గురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షవలననే తెలుస్తుంది మేము జ్యోతిషవిద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ ఇది తప్పని ఋజువుచేస్తే ఇచ్చినకిమ్మకు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-30)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P. M.) Jullundar City.



మానవ సేవ

భారత దేశమున మూల రసాయనములు తయారుచేయుటలో ప్రప్రథమములుగ నుండు భాగ్యము మెట్టూర్ కెమికల్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు కలిగినది. వీరు కొద్దికాలములోనే తమ కావేరీ బ్రాండ్ మూల రసాయనముల నాణ్యతకును, పరిశుద్ధతకును పేరుపొందినారు. వారి శ్రామిక సౌకర్యములు విస్తారము కాగా యం. సి. ఐ. సి. లిమిటెడ్ వారిస్వదేశ ఫైన్ కెమికల్సు, వైద్యమునకుగాను ఆస్పత్రి మందులు, టీకా మందులు, సూది మందులు పేటెంటు మందులు తయారుచేయ నారంభించియున్నారు. వీరి సూది మందులు, పెంటబిన్ అను ఎముకల టానికు అప్పుడే మార్కెటులోనున్నవి. తమ సర్వశక్తుల పని చేసెదవనియును, తమ ఫర్మాక్యుటికల్ లేబరేటరీలో తయారగు అన్నిటి యొక్క పరిశుద్ధతను, నాణ్యతను పూచీ ఇచ్చెదమనియు యం. సి. ఐ. సి. లిమిటెడ్ వారు దీక్షబూనియున్నారు. వారి మిగతా ప్రాడక్టులు త్వరలోనే మార్కెటుకు రాగలవు.

Issued by
THE METTUR CHEMICAL & INDUSTRIAL CORPORATION LIMITED

Mettur Chemicals

Managing Agents:
SESHASAYEE BROTHERS LIMITED
TRICHINOPOLY

FAS-145

డి ఎల్లయిడ్ ఇండస్ట్రియల్ డిస్ట్రిబ్యూటర్సు లిమిటెడ్,
120, ఆర్మీనియన్ వీధి, జార్జిటౌన్, మద్రాసు.

జె. డబ్ల్యు. డి పోవారి

గ్రైప్ టానిక్

పిల్లల వ్యాధులన్నిటిని నివారించి నిజబల మొసగును.

1944 సం॥రం ఆగస్టునెలకూ అమ్ముచున్న పత్రికలకు గాక క్రొత్తవారికి కోరి నంతిస్తాను కొంతికాలమువరకూ సప్లయిచేయజాలమని మనవి చేయుచున్నాము.

ఏజెంట్లు:—వి. యస్. నారాయణ సన్సు, హెడ్డాఫీసు, కాకినాడ.
సౌత్ ఏజెంట్లు:— కేశవరాం అండ్ కో, బంబాయి 336, తట్టిస్ట్రీటు, మద్రాసు.

నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చు
1959-61వ సం॥ల
రెండవ
విక్టరీ ఋణమును
- గురించిన విషయములు

నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చు మొదటి విక్టరీ ఋణము (1957) పదు నొకండు నెలలు లోపుగానే అనగా 1945వ సం॥ ఫిబ్రవరిలో 112 కోట్ల రూపాయలకు మించిన ఋణమియ్యబడిన తర్వాత తిరిగి తీసికొనబడినది.

అదే విధమైన ఒత్తిడి పరతులమీద జారీచేయబడిన నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చు రెండవ (1959-61వ సం॥పు) విక్టరీ ఋణము దురల తెలుపబడునంతవరకు, ఇప్పుడు అమలులో నున్నది.

ఈ ఋణమును మీ బ్యాంకర్లద్వారా కొనవచ్చును. వారు అన్ని విషయములను దేర్పాటు చేయుదురు. లేక బొంబాయి, కలకత్తా, మదరాసు, ఢిల్లీ, కాన్పూరులోని రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాలో లేక ఇతర స్థలములందుండు ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియావారి బ్రాంచులలో లేక ఏ గవర్నమెంటు ట్రెజరీలోనైన మీరు దరఖాస్తు పెట్టుకొనవచ్చును.

సంవత్సర మొదటి నూటికి 3 వంతుల రేటు చొప్పున (డివిడెండ్) లాభములో భాగముల నుండి ఆదాయపుపన్నును తీసివేయగా మిగిలిన పైకము ఆగస్టు 15వ తేదీనను, ఫిబ్రవరి 15వ తేదీనను సంవత్సరమునకు రెండు సార్లు మీ పై విలాసమునను పంపబడును.

ఈ ఋణములో మీరు ఎంత మొత్తమునైనను దాచుకొనవచ్చును.

మూలధనము భద్రముగానుండునని పూచీ ఇయ్యబడినది. నదరు ఋణమును అనగా విజయకు 1959వ సం॥ ఆగస్టు 15వ తేది కంటె ముందుగాకాదుండ, 1961వ సం॥ ఆగస్టు 15వ తేదికంటె ఆలస్యము కాకుండ విడుదలచేసికొనవచ్చును.

మీదు దాచుకొన్న మొత్తమును ఏదాలమందైనను మీరు తిరిగివ్వవచ్చును. ఏలనన, నదరు ఋణము మార్కెటులో ఎప్పుడు నడిచే అప్పుడు ధరయగును, కనుక ఇప్పుడే దానికి దర కట్టు పెట్టుకొనుడు.

ఆదాయపు పన్ను చెల్లింపనవసరములేని, లేక తక్కువ రేటు చొప్పున ఆదాయపు పన్ను చెల్లింపవలసిన రాపతు ఋణదాతలకు ఆదాయపు పన్నులో మినహా ఇయ్యబడును. AAA 222

డబ్బునుకూడబెట్టి అప్పుగానీయండి
నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చే
1959-61వ సం॥ల
రెండవ విక్టరీ
ఋణమును కొనుడు

గవర్నమెంటు ఆఫ్ ఇండియా సైనాను డిపార్టుమెంటువారిచే జారీచేయబడినది.

గిల్‌బర్ట్సు
అతిమూత్ర
నివారిణి

ప్రపంచ ప్రసిద్ధిజెందిన "Gilbert's Diabetes Cure" (గిల్బర్ట్సు డయాబెటిస్ క్యూర్) యిపుడు యిండియాలో దొరకును. అతిమూత్రవ్యాధికి యిది నిశ్చితమగు గొప్ప వైద్య శాస్త్రవేత్తలు అంగీకరించియున్నారు. మూత్రములో చక్కెరను చేర నీయక జబ్బు యెంత కఠినమైనదైన యెంత పురాణమైనదైనా, వెంటనే గుణపరచును. ఇపుడే అమూల్యమైన యీ ఔషధమును ప్రారంభించి, దానివల్ల యేవిధముగా ఆరోగ్యము, జీవితము పెంపొందునో గమనించుడు. ఖరీదు సీసా రు 10/-లు. పక్షంరోజులకు సరిపోవును. పోస్టేజి వేరు. ఇండియా అంతటను అమ్ముబడును.

ఏజెంట్లు: అప్పా అండ్ కో., 286, సైనాబజార్ రోడ్, మదరాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.

రాష్ట్ర వార్తలు

చీరాల

ద్వారపూడి శ్రీకృష్ణా సంత బట్టల వర్తకుల సంఘసభ మానె సుబ్బారావు గారి అధ్యక్షతన 9 న జరిగినది. నెలాఖరు లోగా సంఘ ప్రథమ వార్షికోత్సవం జరుప నిశ్చయించారు.

పుండి

విద్యార్థి కాంగ్రెసువారు 6 న ఏర్పాటుచేసిన అధ్యక్షవక్రమంలో జి. యల్. నరసింహం వుగారు ఆగస్టు విప్లవం గురించి మాట్లాడుతూ విప్లవ వీరులకు జోహార్లన్నారు.

జబ్బల్పూరం

ఆంధ్ర సంఘాధ్యక్షులు కొండేపూడి సుబ్బారావుగారు అలహాబాదుకు బదిలీ పోతున్న సందర్భమున 8 న విందులు జరిగినది.

నాగపురం

పేరాల చేనేత యువజన సంఘంవారు 8 న సేవాగ్రాంపోయి గాంధీజీ దర్శనం చేసుకున్నారు.

ఉరవకొండ

ముక్తాపురం మల్లేశప్పగారి అధ్యక్షతన 7 న జరిగిన సభలో నేతబట్టలకు కంట్రోలు అవసరంలేదని తీర్మానించారు.

వడాలి

కైకలూరి తాలూకా వడాలిలో అపూర్వమైన సుడిగాలివీచి సుమారు రు 2 వేల ఆస్తి నష్టం కలిగినది. ఇండ్ల కప్పులు ఎగరగొట్టుకుపోయి దూలాలు కూడా దూరానికి ఎగిరిపడినవి. ప్రాణ నష్టంలేదు.

బందరు

శ్రీ లక్ష్మీనరసింహ సోమయాజి వైశ్య సమాజంవారు 1945-46 సంవత్సరంలో 25 మంది విద్యార్థులకు రు 652-8-0 లును, 16 గురు విద్యార్థులకు రూపాయలు 740-12-0, తిర్కశిరోమణి విద్యార్థి సూర్యనారాయణకు ప్రతిగారికి రు 400 లును మంజూరు చేశారు.

కడప

జిల్లా కలెక్టరు 7 న జిల్లా ఆహార పరిస్థితులనుగురించి మాట్లాడుతూ కేవలం విపరీత పరిస్థితులవలన అవసరమైతే తప్ప జిల్లాలో వస్త్రకొరకుగాని కడపపట్నంలో వంట చెరకుకొరకుగాని ధరలు పెంచుటలేదని వీడ సాదలు నమ్మేలాగు ప్రకటన చేయవలె నన్నారు.

నర్సాపురం

తోలేటి వేంకటరాజుగారి అధ్యక్షతన 8 న శ్రీ॥ శ్రీ॥ అడపాలసీతారామయ్యగారి సానుభూతి సభ జరిగినది. దీక్షిత భాగవతర్, యర్రమల్లి సాంబమూర్తి, పసుమర్తి సుబ్బారాయుడుగారలు వారిని కీర్తించారు. సభకు ముందు కీర్తిశేషుని ఫోటోను ఊరేగించారు.

హిందూపురం

పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు, రోడ్ ట్రాఫిక్ రూల్సు (రహదారి నడక నిబంధనలు) ను అతిక్రమించిన నేరానికని 10 న సుమారు 100 మందిని బజారులో ఎరెస్టులుచేసి స్టేషనరీ సబ్ మేజస్ట్రేటు యెదుట హాజరుపరచారు. అర్థ రూపాయి వంతున ఒకొక్కరికీ జరిమానాలు పడినవి.

నెల్లూరు

అన్నపోవుల గోవిందరెడ్డిగారి అధ్యక్షతన 8 న జరిగిన సభలో గుడ్డల లోటును గూర్చి, కట్టెల లోటును గూర్చి ఆమంచర్ల సంగాధరరావు, ముత్తరాజు గోపాలరావు, ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం, ఇసాక్ వెంచయ్యగార్లు ఉపన్యసించారు. ఈ లోట్లను తీర్చే విషయమై సూచనలు చేస్తూ తీర్మానంచేశారు.

గూడూరు

గుంటూరులోని శారదానికేతనం కొరకై ఉన్నవ లక్ష్మీనారాయణగారును, నేతి చలపతిగారును నిరాశ్రయులు సేకరించవచ్చినారు. పురప్రముఖులు ఉత్సాహంగా దానధర్మాలు చేశారు.

తాలూకా కాంగ్రెసు ఎసెంబ్లీ వారు సెప్టెంబరు ఆఖరులోగా 2000 మంది కాంగ్రెసు పొవలా సభ్యులను చేర్పించే సన్నాహంలో ఉన్నారు.

మార్కాపురం

మార్కాపురం యువజన సంఘ ప్రారంభోత్సవమును జిల్లా మున్సిఫ్ వై. వెంకటేశ్వరరావుగారు 9 సాయంత్రం లక్ష్మీచెన్నకేశవస్వామి గారి దేవాలయావరణములో చేశారు. యం. పి. రాజం, పి. విశ్వనాథరావు మున్నగువారు సంఘాభివృద్ధినిగురించి మాట్లాడారు. సంఘ స్థాపకుడు పి. వి. ఆర్. కృష్ణరావుగారిని సహాయులు దాసు లింగమూర్తి, యన్. సి. కృష్ణమాచార్యులుగార్లను యన్. సి. నరసింహాచారిగారు అభినందించారు. అనంతరం అల్పవింగు జరిగినది. యం. వి. నాగరాజుగారు పాటకచేరీ చేశారు.

ఆదవాని

జాతీయ సాహిత్య పరిషత్కార్యవర్గసువారు 11 న పరిషత్తు కొత్త భవనంలో సమావేశమై ఆర్డోబరులో 8 గోజుల పాటు మహోత్సవము జరుప నిశ్చయించారు.

దేవస్థానాల కమిషనరు మద్రాసునుంచి (భార్యా సమేతుడై) వచ్చి మంత్రాలయ క్షేత్రం చూచిపోయినాడు. రేపు తిరిగి వచ్చి కోటు మంగరాయస్వామి దేవాలయ పరిపాలక వర్గంలో కలిగిన కలతలను గురించి విచారిస్తారు.

నంద్యాల

ఎయిడెడ్ స్కూల్స్ టీచర్ మేనేజర్స్ సంఘానికి ఎన్నికలు ఇలా జరిగినవి. అధ్యక్షుడు యం. యల్. మనేష్; ఉపాధ్యక్షుడు వి. వి. సెలమయ్య; కార్యదర్శి యల్. రామచంద్రరావు; సంయుక్త కార్యదర్శి డి. పీటర్; కోశాధికారి వి. ఖండోబారావుగారులు

శ్రీ మహానందీశ్వర గో సంరక్షణశాల 24-వ వార్షికోత్సవం చేళపాండ్యి సుబ్బరావు పంతులుగారి అధ్యక్షతన జరిగినది. డమాం పెద్ద ఎల్లప్పగారు వార్షిక నివేదిక చదివారు. రాయసం శేషగిరిరావు, వై. మహానందయ్య మున్నగువారు గో సంరక్షణను గురించి ఉపన్యసించారు. ఇకనుంచీ గో సంరక్షణశాలను దేవాలయ పరిపాలనలో జేర్చ తీర్మానించారు.

తిరుత్తని

కాంగ్రెస్ మంత్రులు ఎత్తివేసిన కల్లు సారాయి అంగళ్లు తిరిగి తెరతీసినవి. చంద్రగిరి రివిన్యూ డివిజనల్ ఆఫీసరు వేలంపాటలు జరుపగా హెచ్చు మొత్తానికే పాడినారు.

ఉస్మాన్ సాహెబుగారి అధ్యక్షతన జరిగిన హాస్యప్రదర్శనాల ఆదాయం రెడ్ క్రాస్‌నిధికి సమర్పించబడినది.

పోలీస్ జవానొకరు రాత్రి డ్యూటీలో పాకీస్త్రీని బలవంతం చేయబోయాడనే నేరం తిరుపతి పోలీస్ డెప్యూటీ సూపరింటెండెంటు విచారిస్తున్నారు.

సుమారు లక్షమంది యాత్రికులు ఉత్సాహంతో సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి తెప్పఉత్సవాలు అయిదురోజులు జరిగినవి.

పాలకొల్లు

నరసాపురం తాలూకా కాంగ్రెసు ఎసెంబ్లీ సర్వసమావేశము 9 న ఇందుకూరి సత్యనారాయణరాజుగారి అధ్యక్షతనజరిగి నపుడు భాస్కర్ల ఈశ్వరుడుగారి నృతికి సానుభూతి తెలిపారు. పెద్దిశెట్టి సూర్యనారాయణరాజుగారిని సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. గొట్టుముక్కల వెంకన్న, పోలిశెట్టి సుబ్బరావు, జక్కంశెట్టి ఆదినారాయణగార్ల ఎసెంబ్లీ అధ్యక్ష కార్యదర్శులను నిర్మాణ కార్యక్రమమునకై ప్రకాశం నిధి పేరిట పైకం వసూలుచేయుటకు కమిటీగా నియమించారు.

యువజన కాంగ్రెసువారు 8 న బ్రాడీపేటలో కొల్లా వెంకట్రామయ్యగారి పేరున రాత్రి పాఠశాల ప్రారంభించారు. ఇందుకూరి సత్యనారాయణరాజు గారు పాఠశాలను మొదలుపెట్టారు. అనంతరం నందివాడ సత్యనారాయణగారి అధ్యక్షతను జరిగిన సభలో వయస్సులు విద్యావ్యాకతను ఉపన్యాసాలు జరిగినవి.

పుత్సలనీలకంఠంగారి అధ్యక్షతను పట్న చేనేత సంఘ సర్వసమావేశము 8 న జరిగినది. నేతబట్టల కంట్రోలులో నేతవారికి కాపుదల ఏర్పాటు చేయాలనిన్నీ రంగులు వగైరా పదార్థాలకుకూడా కంట్రోలు పెట్టించవలెనని అ. భా. చేనేత బోర్డువారిని కోరుతూ తీర్మానించారు.

కమ్యూనిస్టు సహకారి పశ్చాత్తాపము

భీమవరం, ఆగస్టు 10: భీమవరం తాలూకా రైతుసంఘంనుంచి పదవికి రాజీనామా యిస్తున్నానని కలిదిండి సీతారామరాజుగారు నెరుపుమిల్లినుంచి (4 న) ఇలా తెలుపుతున్నారు:

ఇదివరలో కమ్యూనిస్టుల మాటలకు మోసపోయి పార్టీకి ధనసహాయమున్న యితర విధముగైన సహకారమున్న చేస్తి ఉన్నాను. నేను తాలూకా రైతుసంఘంలో కార్యకర్త సభ్యునిగ ఉన్నాను. ఈ మధ్య జరిగిన ఏలూరువగైరా సంఘటనలను బట్టిన్నీ, జాతీయ నాయకుల ప్రకటనలను బట్టిన్నీ నేను పొరబడ్డానని తెలిసికొని పశ్చాత్తాప పడుతున్నాను. కాంగ్రెస్ ఏకైక రాజకీయసంస్థ, గాంధీ ఏకైక జాతీయ నాయకుడు అనే విశ్వాసంతో యీ ప్రకటన చేస్తున్నాను. ప్రజలు నన్ను యీసమయం దు ఏవిధంగాను అనుమానించవలదనిన్నీ, కమ్యూనిస్టుల ప్రచారమునకు మోసపోవద్దనిన్ని కోరుచున్నాను. రైతుసంఘమునుంచి నా పదవికి రాజీనామా ఇస్తున్నాను."

పాకాల రైల్వేయూనియన్ 3-వ వార్షికోత్సవము

తిరుపతి, ఆగస్టు 12: ఎం. ఎస్. ఎం. రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ పాకాల బ్రాంచి సూడ్రో వార్షికోత్సవము నేడు పాకాలలో కె. యల్. నరసింహన్ గారి అధ్యక్షతన జరిగినది. (అధ్యక్షత వహించవలసిన వి. వి. గిరిగారు రాలేదు). బాల చంద్రమీనను గారు సభను ప్రారంభించారు.

వెంటనే సమస్త ఎన్నికలూ జరిపి అందులో గెలిచిన పార్టీకి రాజ్యాధికారం ఇవ్వవలెనని అధ్యక్షుడు చెప్పాడు. రైల్వే పనివారల కోర్కెలు రైల్వేబోర్డువారు అంగీకరించకుండుటకు అది ప్రజలవశంలో లేకపోవటమే కారణమన్నారు. జాతీయ ప్రభుత్వావశ్యకతను గురించి నొక్కి చెప్పారు.



మీకు కావలసిన రైసు హల్లర్లు, పిండి మిషనులు, సీకాయ మిషనులు, పంపు సెట్లు, వీటికి సంబంధించిన యితర స్పేర్ సామానులు, బెల్టింగు, పుల్లీ తదితర మెషినరీ సామానులకు మాకు వ్రాయండి.

ది పాపులర్ మిల్లు స్టోర్సు,
5, సెంబుదాస్ వీధి,
జి. టి. మదరాసు.

కెమిస్టులందరివద్దను దొరకును.

కుష్ఠు, బొల్లి

వగైరా మహమ్మారులు. పెగ. నవాయి వ్యాధులకు. గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు. వి. రెడ్డిలండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం. తూర్పుగోదావరి జిల్లా.

మనసారవందిని

ఎదవు, పసిమి, తెలుపుగల శేగలు. మూత్రపుమంట, తీపి కునుమవ్యాధులకు వజ్రాయుధం. అనుపానమునకు చందిని అత్తమనపో పెట్టుడు 2-8. పోస్టేజి 0-10-0. వి. ఇ. ఏ. అండ్ కంపెనీ, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

విజయ సింధూరము
రిజిష్టరు.
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు. 4-0-0.
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు:- ఏలూరు.

మీరేల
సన్నపడి
ఆరోగ్యమును
పెంపొందించు
కొనగూడదు

ప్రతిదినము రాత్రి రెండుబైల్ బీన్సు పుచ్చుకొనవలెనను సూత్రమును అనుసరించిన ఉపవాసములు చేయకుండ, లేక ఎక్కువ వ్యాయామము చేయకుండ మీరు ఆరోగ్యముగను, బక్కపల్చగాను, అందముగను నుండవచ్చును.

బైల్ బీన్సు మీకు ఒక్కదినములోనే గుణమును కలిగించును. త్వరలోనే మీయొక్క స్థూలశరీరములో మార్పు కాన్పించును. అందుచేత ప్రతివారు ఆశ్చర్యపడునట్లు యీ బైల్ బీన్సువల్ల, నిద్రించుచు, సన్నపడుదు.

ప్రతిదినము 10,00,000 కు పైగా బైల్ బీన్సు అమ్ముబడుచున్నవి.

ముందులవర్తకులందరు బైల్ బీన్సును అమ్ముదురు.

కొత్త స్టాకులు వచ్చినవి,
లోకల్ ఏజంట్లు:-దాదా & కో, పి.టి. మద్రాసు.

బైల్ బీన్సు పనిచేయు విధము:— బైల్ బీన్సు వనస్పతిపదార్థములచే తయారుచేయబడుటచే, సుఖముగా ప్రతిరాత్రియు సేవించవచ్చును. అది ప్రమమును బలపర్చి, సుఖవిరేచనమగునట్లు చేయును. ఇట్లేవిధముగా శరీరమునకు ఆరోగ్యమును, ఆనందమును కల్గజేయును.

BILE BEANS
బైల్ బీన్సు మీ ఆరోగ్యమును, అందమును వృద్ధిచేయును.

మీ జిల్లా
మిమ్ము ప్రేమించుతుంది

స్వపరిచయములలో కూడ
ఆర్థికప్రయోజనము చాల ఉన్నది!
మీ స్నేహితులకు ప్రశస్తముగ సేవజేసి
ఐశ్వర్యవంతులై యుండండి
దేశీయ జీవితబీమా సంస్థలలో
మిక్కిలి సౌష్టవమైనదగు
వెస్టరన్ ఇండియా
లైఫ్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్, సతారా.

మద్రాసు రాజధానిలోను, సంస్థానములలోను, అన్నిజిల్లాలలోను ఆకర్షణీయమగు షరత్తులపై ఆర్గనైజర్లు కావలెను.

షరత్తులకు వెంటనే మాకు వ్రాయగోరెదము.

మానేజరు, మద్రాసుబ్రాంచి,
16, మూర్ వీధి, జి. టి., మద్రాసు.



వృథా స్థలాలలో

ఇసుకతోటి, రాళ్లతోటి నిండిన పొలములనుండి ఊరగూ మంచుగా వినిపిస్తున్న పాటిగంటలు గిణగణతో పోయాన్న ఒంటెలపారు గూడవ సమూహాలుగంటె ఎక్కువగుమ్ము లేగగొట్టుతాయి. ధూమిమావరుంచి నాలా ఎత్తైన గుడారములోవున్నా, స్వారి చేయువానికికూడా దాహంతో గొంతుక ఆగ్రుకుపోతుంది.

అతి దూరప్రదేశాలమధ్య, ముఖ్యంగా నీరులేని స్థలాల మధ్య ఒంటెగుంపులుకాన్వాయిలు నడవస్తూంటాయి. ఏడ్చినా సెలయేరు కానీ, బావినీటిచెరువుకానీ, ఎక్కడవున్నా అక్కడ స్వచ్ఛమైన నీరు (నీ) చేయడానికి ఏర్పాట్లు ఉన్నాయి.

బెలూచి, రాజపుత్ర స్థానాల ఎడారులవద్దా, నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్‌లోని ఉన్నతమైన పర్వతప్రదేశములలోనూ

విశాలమైన విధానం. అందరికీ స్వచ్ఛమైన తేనీరు.

స్వచ్ఛమైన స్థితిలో బ్రూక్ బాండ్ టీ అందచేయుటకు తోంది.

బ్రూక్ బాండ్

రెండు ఆకులు — ఒక మొగ్గ.